RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:30 MONDAY, JUNE 1,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :30 సోమవారం, జూన్ 1, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రూ.5.20 కోట్లతో కొండాపురం

### పొన్నెకల్లు రోడ్డు పనులకు శంకుస్థాపన..



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంలో రూ.5.20 కోట్ల వ్యయంతో పొన్నెకల్లు నుండి కొండాపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. - మిగతా2లో

## ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలు పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 'ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్' అమలుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాన్ని ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా అమలు చేయాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ట్రస్ట్‌లో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులకు, పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులకు అవకాశం కల్పించాలని నిశ్చయించారు. ప్రభుత్వ ఉద్యోగినే ట్రస్ట్ సీఈవోగా నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ట్రస్ట్ కమిటీని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ కింద సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఇప్పటికే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల వివరాల సేకరణ ప్రారంభమైంది. డేటా అప్‌లోడ్ చేయాలని గతంలోనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నేటితో ఆ గడువు ముగియనుంది. డేటా అప్‌లోడ్ తర్వాత హెల్త్ కారులు మంజూరు అయ్యే అవకాశం ఉంది. కాగా, ఈ పథకం ద్వారా నగదు రహిత వైద్య సేవలను ప్రభుత్వం అందించనుంది. దీని ద్వారా ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పించనుంది.



## రైతుల పేరుతో దుష్ప్రచారం చేయొద్దు..

## కేటీఆర్‌కి ఆది శ్రీనివాస్ వార్నింగ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మాజీ మంత్రి కేటీఆర్ పై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్లుగా కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం ఆ మాట ఎప్పుడు అనలేదని తేల్చి చెప్పారు. - మిగతా2లో



## రైతు డిస్కం ఏర్పాటు చేసి మిగతా రెండు డిస్కంలు ప్రైవేట్ పరం చేసే కుట్ర

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రైతు డిస్కం పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త డిస్కం ను ఏర్పాటు చేసి మిగతా రెండు డిస్కంలను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తాము ఆ ప్రయత్నం చేయటం లేదని ప్రెస్ మీట్ పెట్టి చెప్పే దమ్ము సీఎంకు ఉందా అని సవాల్ - మిగతా2లో



## ఈటల రాజేందర్ ఫ్లెక్సీల వివాదం..

### రామచందర్ రావు ఏమన్నారంటే...



తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ని విమర్శిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్ల వ్యవహారం పై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను చూసి తట్టుకోలేక కొందరు కావాలనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. - మిగతా2లో

## క్యాన్సర్ చికిత్సలో నిమ్స్ మరో ముందడుగు..

## ఖరీదైన పరీక్షలు ఇక ఉచితం




తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించి, రోగికి ప్రత్యేకమైన చికిత్స అందించే లక్ష్యంతో మరో కీలక ముందడుగు వేసింది. అత్యాధునిక 'లిక్విడ్ బయాప్సీ' పరీక్షలను - మిగతా2లో

## చల్లని కబురు.. మరో పది రోజుల్లో

### తెలంగాణకు నైరుతి రుతుపవనాలు!



తెలంగాణ పత్రిక ప్రతినిధి


భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకనున్నాయి. జూన్ 10 నుంచి 12వ తేదీ మధ్య తెలంగాణలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు - మిగతా2లో

## దిగ్బంధనాన్ని ఉల్లంఘించిన నౌక..

## అమెరికా క్షిపణి దాడి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఇరాన్ పై అమలు చేస్తున్న దిగ్బంధనాన్ని ఉల్లంఘించేందుకు ప్రయత్నించిన ఓ కార్గో నౌకపై అమెరికా సైన్యం క్షిపణి దాడి చేసింది. గాంబియా జెండా కలిగిన ఆ కార్గో నౌక ఇరాన్ పోర్ట్ వైపు ప్రయాణిస్తుండగా, అమెరికా సైన్యం పలుసార్లు - మిగతా2లో



## వియత్నాం చేతికి 'బ్రహ్మోస్' అస్త్రం..

## డీల్ ఖరారు చేసిన భారత్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ మరో కీలక మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి 'బ్రహ్మోస్'ను వియత్నాంకు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇదే తరహా ఒప్పందం ఇండోనేషియాతో కూడా తుది దశలో ఉందని భారత - మిగతా2లో



# రూ.5.20 కోట్లతో కొండాపురం పొన్నెకల్లు రోడ్డు పనులకు శంకుస్థాపన..

-మొదటిపేజీ తరువాయి

ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ లతో కలిసి ఆయన ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.

**ఆర్థిక ఇబ్బందులున్నా హామీల అమలు..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుందని, కొండాపురం--పొన్నెకల్లు రోడ్డు పూర్తయితే ఈ ప్రాంత రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

**రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ..**

రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేర (రెండు లక్షల రూపాయల వరకు) రైతు రుణమాఫీ చేశామని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బాధ్యత ముగించుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని చెప్పారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నామని తెలిపారు.

**జూన్ ఒకటి నుంచే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత**

పేదలకు పక్కా గృహాలు అందించే ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత మంజూరు ప్రక్రియ జూన్ 1 (సోమవారం) నుంచే ప్రారంభం కానుందని మంత్రి వెల్లడించారు. ఈ విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు, ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే మంజూరైన 4.50 లక్షల ఇళ్లకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు.

**రెండేళ్లలో 72 వేల మందికి ఉద్యోగాలు..**

ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలోనే 72 వేల మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించామని మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఆర్‌డీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వియత్నాం చేతికి 'బ్రహ్మోస్' అస్త్రం.. డీల్ ఖరారు చేసిన భారత్

-మొదటిపేజీ తరువాయి

సింగపూర్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక షాంగ్రీ–లా డైలాగ్ భద్రతా సదస్సులో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. "వియత్నాంతో బ్రహ్మోస్ ఒప్పందం ఇప్పటికే పూర్తయింది. బహుశా బహిరంగంగా ప్రకటించనప్పటికీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఇండోనేషియాతో చర్చలు కూడా తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే ఒప్పందం ఖరారు కావచ్చు" అని రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. నివేదికల ప్రకారం వియత్నాంతో కుదిరిన ఒప్పందం విలువ సుమారు రూ. 5,800 కోట్లు. ఇందులో భాగంగా తీరప్రాంత రక్షణ క్షిపణి వ్యవస్థలు, తొలి విడత క్షిపణులు, శిక్షణ, ఇతర సాంకేతిక సహకారం అందించనున్నారు. భవిష్యత్తులో వియత్నాం గగనతలం నుంచి ప్రయోగించే బ్రహ్మోస్ క్షిపణులను కూడా కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే 2022లో ఫిలిప్పీన్స్ సుమారు 375 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందంతో బ్రహ్మోస్‌ను కొనుగోలు చేసిన తొలి విదేశీ దేశంగా నిలిచింది. ఇప్పుడు వియత్నాం, త్వరలో ఇండోనేషియా కూడా ఈ జాబితాలో చేరనున్నాయి. దక్షిణ చైనా సముద్రంలో చైనాతో తీవ్రమైన ప్రాదేశిక వివాదాలు ఎదుర్కొంటున్న వియత్నాం, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలు తమ రక్షణ సామర్థ్యాన్ని పెంచుకుంటున్న తరుణంలో ఈ ఒప్పందాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ధ్వని కన్నా మూడు రెట్ల వేగంతో (మాక్ 3) ప్రయాణించే బ్రహ్మోస్ క్షిపణిని భూమి, గాలి, సముద్రం నుంచి ప్రయోగించవచ్చు. దీని వేగం, కచ్చితత్వం కారణంగా శత్రువుల యుద్ధ నౌకలను, కీలక సైనిక స్థావరాలను వేగంగా ఛేదించగలదు. 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత చైనాతో సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో తన వ్యూహాత్మక ప్రభావాన్ని పెంచుకోవాలని భారత్ భావిస్తోంది. రక్షణ ఎగుమతులను 2030 నాటికి రూ. 50,000 కోట్లకు చేర్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మలేషియా, థాయ్‌లాండ్ వంటి ఇతర ఆగ్నేయాసియా దేశాలు కూడా బ్రహ్మోస్ కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

# క్యాన్సర్ చికిత్సలో నిమ్స్ మరో ముందడుగు.. ఖరీదైన పరీక్షలు ఇక ఉచితం

-మొదటిపేజీ తరువాయి

త్వరలోనే రోగులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ప్రకటించారు. కేవలం రక్త నమూనా ద్వారానే క్యాన్సర్ దశ, దాని తీవ్రతను గుర్తించే ఈ విప్లవాత్మక సేవలను ఆరోగ్యశ్రీ కింద పూర్తిగా ఉచితంగా అందించనుండటం క్యాన్సర్ రోగులకు పెను ఊరటనిచ్చే అంశం. సాధారణంగా క్యాన్సర్ నిర్ధారణకు కణితి నుంచి కొంత భాగాన్ని శస్త్రచికిత్స ద్వారా తీసి 'టిష్యూ బయాప్సీ' చేస్తారు. ఇది రోగికి కొంత బాధ కలిగించే ప్రక్రియ. దీనికి భిన్నంగా, లిక్విడ్ బయాప్సీ విధానంలో కేవలం ఒక రక్తపు చుక్కతోనే శరీరంలో వ్యాపించిన క్యాన్సర్ కణాల డీఎన్‌ఏను విశ్లేషించి వ్యాధి తీవ్రతను గుర్తిస్తారని నిమ్స్ పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ శాంతవీర్ జి. ఉప్పిన్ వివరించారు. దీనివల్ల రోగికి ఎలాంటి కోత, శస్త్రచికిత్స అవసరం ఉండదు. ఇప్పటికే నిమ్స్‌లోని క్యాన్సర్ జీనోమిక్స్ సెంటర్‌లో 'నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్' (ఎన్‌జీఎస్) టెక్నాలజీతో రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ 'డైమండ్ ప్రాజెక్టు'లో భాగంగా ఈ సేవలను ప్రారంభించారు. క్యాన్సర్‌కు కారణమయ్యే జన్యుపరమైన మార్పులను గుర్తించి, రోగి శరీరతత్వానికి అనుగుణంగా 'టార్గెటెడ్ థెరపీ' అందించడానికి ఈ పరీక్షలు కీలకం. 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 1,443 మంది రోగులకు ఈ ఖరీదైన జన్యు పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించి, వారికి మెరుగైన చికిత్స అందించినట్లు డాక్టర్ బీరప్ప తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చయ్యే ఎన్‌జీఎస్, లిక్విడ్ బయాప్సీ వంటి అత్యంత ఆధునిక పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రిలో, అదీ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. ప్రభుత్వ మద్దతుతో నిమ్స్ అందిస్తున్న ఈ ప్రపంచస్థాయి వైద్య సేవలు, ఎందరో పేద, మధ్యతరగతి క్యాన్సర్ బాధితులకు పునర్జన్మను ప్రసాదించనున్నాయని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

# ఈటల రాజేందర్ ఫ్లెక్సీల వివాదం.. రామచందర్ రావు ఏమన్నారంటే...

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయనే సంకేతాలను ప్రజల్లోకి పంపేందుకు కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు. అయితే ఇలాంటి ప్రయత్నాలను పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ఈ అంశంపై చట్టపరంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

**ముక్తకంఠంతో ఖండించిన నేతలు..**

ఈటల రాజేందర్‌ను కించపరిచే విధంగా ఏర్పాటు చేసిన బ్యానర్లను ముక్తకంఠంతో ఖండిస్తున్నామని తెలంగాణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు చెప్పారు. ఈ మేరకు బీజేపీ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, కాటిపల్లి వెంకట రమణారెడ్డి, డా. పాల్వాయి హరీశ్ బాబు, పవార్ రామారావు పటేల్, పైడి రాకేశ్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ ఎమ్మెల్సీలు ఏవీ ఎన్ రెడ్డి, డా. సి. అంజిరెడ్డి, మల్కా కొమురయ్య తీవ్రంగా స్పందించారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదని, తెలంగాణలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను చూసి భయపడుతున్న వారే ఇలా చేశారని మండిపడ్డారు. దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన ఈటల రాజేందర్ ప్రజాజీవితంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిని అవమానించేందుకు ప్రయత్నించడం నీచ రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణలో బీజేపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక అధికార పార్టీతో పాటు ఇతర ప్రత్యర్థి రాజకీయ శక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాయని ఆగ్రహించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ పూర్తిగా ఐక్యంగా ఉందని, ఇలాంటి కుట్రలు పార్టీ ఐక్యతను దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, రాజకీయ లబ్ధి కోసం చేసే ఇలాంటి ప్రయత్నాలను తిరస్కరిస్తారని బీజేపీ నేతలు, కార్యకర్తలు పేర్కొన్నారు.

# రైతుల పేరుతో దుష్ప్రచారం చేయొద్దు.. కేటీఆర్‌కి ఆది శ్రీనివాస్ వార్నింగ్

-మొదటిపేజీ తరువాయి

గాంధీభవన్‌లో ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. తమ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చామని కేటీఆర్ బడాయి కబుర్లు చెపుతున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో 12 గంటల కరెంట్ మాత్రమే ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ హక్కు అని వ్యాఖ్యానించారు. ఉచిత విద్యుత్‌పైన తొలి సంతకం చేసింది అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డినే అని ప్రస్తావించారు.

**కేసీఆర్ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వలేదు..**

రైతును రాజు చేయాలనే ఆలోచనతోనే కాంగ్రెస్ ఉచిత విద్యుత్ ఇచ్చిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏనాడు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వలేదని అన్నారు. గత యాసంగి సీజన్‌లో విద్యుత్ ఇవ్వలేదని ఏ సబ్‌స్టేషన్ దగ్గర చిన్న ధర్నా కూడా జరగలేదని.. అది తమ నిబద్ధత అని చెప్పారు. నాణ్యమైన విద్యుత్‌ను ఎలాంటి అంతరాయాలు లేకుండా తమ ప్రభుత్వం సరఫరా చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం రైతు డిస్కం పెడితే కేటీఆర్‌కు అంత నొప్పి ఎందుకుని ప్రశ్నించారు. రైతు ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం డిస్కం ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. మోటార్లకు మీటర్లు పెట్టమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారని పేర్కొన్నారు. మోటార్లకు మీటర్లు పెడితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని.. అయినా కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆది శ్రీనివాస్ ఆగ్రహించారు. ఒకవేళ తాము మీటర్లు పెట్టకపోతే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయదా..? అని సీఎం ఛాలెంజ్ చేశారని అన్నారు. సీఎం సవాల్‌ను కేటీఆర్ ఎందుకు స్వీకరించడం లేదు..? అని నిలదీశారు. రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఆయన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తే కాంగ్రెస్ లక్షలాది మంది కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఇప్పటికైనా రైతుల విషయంలో కేటీఆర్ దుష్ప్రచారం మానుకోవాలని ఆది శ్రీనివాస్ హితవు పలికారు.

## దిగ్బంధనాన్ని ఉల్లంఘించిన నౌక అమెరికా క్షిపణి దాడి

-మొదటిపేజీ తరువాయి

స్పందించకపోవడంతో దాని ఇంజిన్ గదిని లక్ష్యంగా చేసుకుని హెల్‌ఫైర్ క్షిపణిని ప్రయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. మే 29న గల్ఫ్ ఆఫ్ ఒమన్ సమీపంలో ఈ ఘటన జరిగిందని, నౌక సిబ్బందికి 20కి పైగా హెచ్చరికలు జారీ చేసినప్పటికీ స్పందన రాలేదని సెంట్రల్ కమాండ్ పేర్కొంది. దీంతో అమెరికా యుద్ధవిమానం నౌక ఇంజిన్ రూమ్‌పై దాడి చేసి దానిని నిలిపివేసిందని వెల్లడించింది. ఈ దాడిలో ఆ నౌక ఇంజిన్ తీవ్రంగా ధ్వంసమైనట్టు సమాచారం. ఈ దాడిలో ఎవరైనా గాయపడ్డారా అనే విషయంపై అమెరికా సైన్యం ఎలాంటి సమాచారమూ వెల్లడించలేదు. ఇరాన్–అమెరికా మధ్య ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది . అయినప్పటికీ ఇరాన్‌పై అమెరికా నౌకా దిగ్బంధనాన్ని అమలు చేస్తోంది. ఈ దిగ్బంధనంలో భాగంగా ఇప్పటివరకు ఐదు వాణిజ్య నౌకలను నిలిపివేసి, 116 నౌకలను దారి మళ్లించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.

## చల్లని కబురు.. మరో పది రోజుల్లో తెలంగాణకు నైరుతి రుతుపవనాలు!

-మొదటిపేజీ తరువాయి

దీంతో ఎండల తీవ్రత తగ్గి, వర్షాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం కేరళ, దాని పరిసర ప్రాంతాల్లో విస్తరించిన నైరుతి రుతుపవనాలు రానున్న నాలుగైదు రోజుల్లో తమిళనాడులోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. ఇందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనాల కారణంగా రుతుపవనాలు వేగంగా ముందుకు కదులుతున్నాయని అధికారులు తెలిపారు. లక్షద్వీప్, కొమోరిన్ ప్రాంతం నుంచి ఈశాన్య బంగాళాఖాతం వరకు రుతుపవనాలు ఇప్పటికే విస్తరించాయి. రుతుపవనాల రాకతో రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాల్పులు క్రమంగా తగ్గుముఖం పడతాయని అధికారులు తెలిపారు. శనివారం ఆసిఫాబాద్ జిల్లా దేహాగాన్‌లో రికార్డు స్థాయిలో 46.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనప్పటికీ, రానున్న రోజుల్లో ఉపశమనం లభించనుంది. జూన్ 5 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు 38–39 డిగ్రీల మధ్య స్థిరపడనున్నాయి. కాగా, ఆది, సోమవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

## రైతు డిస్కం ఏర్పాటు చేసి మిగతా రెండు డిస్కంలు ప్రైవేట్ పరం చేసే కుట్ర

-మొదటిపేజీ తరువాయి

రైతు డిస్కం ఏర్పాటు ద్వారా ఉచిత విద్యుత్, మోటార్లకు మీటర్లు పెట్టమంటూ మీడియాతో చిట్ చాట్ లో సీఎం మాట్లాడిన అంశాలపై కవిత కౌంటర్ ఇచ్చారు. బంజరాహిల్స్ లో తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆదివారం ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ఈ ముఖ్యమంత్రి ఉచిత విద్యుత్ ఎత్తివేయని చెప్తుంటేనే ఇంకా ఎక్కువ అనుమానించాల్సి వస్తోందన్నారు. చిట్ చాట్ లో కాకుండా అవే విషయాలను ప్రెస్ మీట్ ద్వారా ప్రజలకు చెప్పాలన్నారు. బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలనే పట్టించుకోని ఈ సీఎం ఇప్పుడున్న చెబుతున్న మాటలకు కట్టుబడి ఉంటాడని నమ్మకం లేదన్నారు. రైతులకు నష్టం చేసే రైతు డిస్కం కు ఈఆర్సీ ఎట్టి పరిస్థితుల్లో పర్మిషన్ ఇవ్వొద్దని కోరారు. ఒకవేళ పర్మిషన్ ఇస్తే సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే దాన్ని అడ్డుకుంటామన్నారు. ఇప్పటికే తెలంగాణ జాగృతి తరపున కేసు వేసినట్లు కవిత చెప్పారు.

**ప్రైవేట్ పరం చేయమని చెప్పే దమ్ముందా?**

రైతు డిస్కం గురించి ఆరు నెలల పాటు సీక్రెట్ గా ఉంచిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు చిట్ చాట్ పేరుతో దొంగచాటుగా మాట్లాడుతున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల ఆరోపించారు. రైతు డిస్కం కారణంగా ఉచిత విద్యుత్, రైతుల మోటార్లకు మీటర్లు పెడతారని మేము మాట్లాడితే కాదని ఆయన అంటున్నారని చెప్పారు. కానీ ఇదే విషయాన్ని ఎందుకు ప్రెస్ మీట్ పెట్టి చెప్పటం లేదని ప్రశ్నించారు. బహిరంగ సభల్లోనే ఎన్నో హామీలు ఇచ్చి ఎగ్గొట్టిన ఈ ముఖ్యమంత్రి చిట్ చాట్ లో మాట్లాడే మాటలపై జవాబుదారీ గా ఉంటారా అని అనుమానం వ్యక్తం చేశారు. రైతు డిస్కం పేరుతో కొత్తగా డిస్కం ఏర్పాటు చేసి మిగతా రెండు డిస్కం లను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపించారు. నిజంగా ప్రైవేట్ పరం చేసే ఆలోచన లేకుంటే...డిస్కం లను ప్రైవేట్ పరం చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లమని చెప్పే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు. ఈ ముఖ్యమంత్రి అంత గట్టిగా చెప్పినప్పటికీ మాకు నమ్మకం కుదరకపోవటానికి గత చేదు అనుభవాలే కారణమన్నారు. ఈ సారి రైతు భరోసా ఇప్పుడు రెండు ఎకరాల లోపు వారికే ఇచ్చారు. రైతు రుణ మాఫీ 30 శాతం మందికి కూడా కాలేదు. బోనస్ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటమని చెప్పి ఇప్పటికీ కొనుగోలు సరిగా చేయటం లేదని గుర్తు చేశారు. రైతు బీమాను యాక్సిడెంటల్ బీమాగా మార్చేసే కుట్ర చేశారన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం చేపట్టిన అన్ని చర్యలు రైతులకు వ్యతిరేకంగానే ఉన్నాయన్నారు. అందుకే ముఖ్యమంత్రి చెప్పే మాటల మీద నమ్మకం కుదరటం లేదని కవిత అన్నారు. రైతు డిస్కం ను ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని కవిత స్పష్టం చేశారు. రైతులకు నష్టం చేసే ఈ ప్రపోజల్ ను ఈఆర్సీయే రిజెక్ట్ చేయాలని కోరారు. కొత్త డిస్కం లో రైతులే వినియోగదారులుగా ఉంటారు కనుక ఈఆర్సీ వారి అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. మొత్తం 33 జిల్లాల్లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలన్నారు. ఈఆర్సీ ఈ ప్రపోజల్ కు ఒకే చెబితే న్యాయం పోరాటం చేస్తామని కవిత స్పష్టం చేశారు. ఇప్పటికే దీనిపై స్వచ్ఛంద సంస్థ అయిన తెలంగాణ జాగృతి తరఫున కేసు ఫైల్ చేశామన్నారు. సుప్రీంకోర్టు లో పోరాటం చేసైనా సరే రైతు డిస్కంను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో చేస్తున్న కుట్రలకు రాష్ట్ర సర్కార్ వత్తాసు పలుకుతోందని కవిత అన్నారు. కేంద్రం ఇస్తోన్న ఒక్కో జీవోకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటున్నాయని చెప్పారు.

# పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 31


జగిత్యాల జిల్లాలో వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో రైతులు పంట అవశేషాలను. ముఖ్యంగా వరి కొయ్యలను బహిరంగంగా కాల్చివేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూసారం తగ్గిపోతుందని, మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ కార్బన్, ఉపయోగకర సూక్ష్మజీవులు. వానపాములు నశించి భూమి సారవంతత క్షీణిస్తుందని పేర్కొన్నారు. పంట అవశేషాల దహనం కారణంగా మంటలు అదుపు తప్పి సమీపంలోని ఆయిల్ పామ్ తోటలు, మామిడి తోటలు,ఇతర పంట పొలాలకు వ్యాపించే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనివల్ల రైతులు గణనీయమైన ఆర్థిక నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో పొడి వాతావరణ పరిస్థితుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించి సమీప వ్యవసాయ భూములను దెబ్బతీసే అవకాశం ఉన్నందున రైతులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు. విద్యుత్ సరఫరా తీగలు దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు. దీనివల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో పాటు ప్రజలు, రైతులు ,విద్యుత్ సిబ్బందికి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రజా ఆస్తుల రక్షణ దృష్ట్యా రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని,రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను. పంట అవశేషాలను తగలబెట్టడం నిషేధించబడిందని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం రూ.5,000 నుండి రూ.25,000 వరకు జరిమానా విధించడంతో పాటు అవసరమైతే ఇతర చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.రైతులు పంట అవశేషాలను పొలంలోనే కలియదున్ని, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వంటి ఎరువులను వినియోగించడం ద్వారా వాటిని త్వరగా కుళ్లిపోయేలా చేసి సేంద్రియ ఎరువులుగా మార్చుకోవచ్చని సూచించారు. ఈ విధానం ద్వారా నేలలో పోషకాలు పెరిగి తదుపరి పంటలకు అధిక దిగుబడులు సాధించేందుకు




దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట అవశేషాల శాస్త్రీయ నిర్వహణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తు న్నామని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ, భూసార పరిరక్షణ, ప్రజారోగ్య పరిరక్షణతో పాటు సమీపంలోని ఆయిల్పామ్, మామిడి తోటలు, ఇతర పంటలు, విద్యుత్ మౌలిక వసతులను అగ్ని ప్రమాదాల నుంచి కాపాడేందుకు పంట అవశేషాల దహనానికి పూర్తిగా దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సి ఎస్ ఆర్ అవార్డును దక్కించుకున్న 'నవ' లిమిటెడ్








భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 31

ఈనెల 30న హైదరాబాద్ లో ఐటీసీ కాకతీయ వేదికగా జరిగిన హైదరాబాద్ మేనేజ్మెంట్ 2025-26 సిఎస్ఆర్ అవార్డును' ముఖ్య అతిథి త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి గౌరవ అతిథి జడ్జ్ హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ ఎస్.నంద చేతులమీదుగా "నవ లిమిటెడ్" ప్రతినిధులు కంపెనీ సెక్రెటరీ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.ఎన్.రాజు, సి ఎస్ ఆర్ మేనేజర్ సిహెచ్.శ్రీనివాసరావు, సోషల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు అవార్డును అందుకున్నారు. సామాజిక కార్యక్రమాలు (ఆరోగ్యం, విద్య, జీవనోపాదులు ఇతర కార్యక్రమాల) ద్వారా సామాజిక అభివృద్ధికి 'నవ లిమిటెడ్' చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు దక్కిందని వైస్ ప్రెసిడెంట్ యూనిట్ హెడ్, తెలంగాణ ఆపరేషన్, రేర్ అడ్మిరల్ ఎల్వి శరత్ బాబు ( వి) తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎ,ప్రెసిడెంట్, ఎ.దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, ఎమ్.శరత్ చంద్ర, సెక్రెటరీ శ్రీనివాసు దేవన్, ట్రెజరర్ సి.రమేష్ లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ, ఎస్.నందన తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కెరటం ఇందిరాల దుర్గయ్యకు బీసీ బహుజన సంఘాల ఘన నివాళి

కొత్తగూడెం, మే 31 (తెలంగాణ పత్రిక):

సామాజిక ఉద్యమకారుడు, రజక వృత్తిదారుల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన బీసీ నాయకుడు ఇందిరాల దుర్గయ్య మృతి పట్ల బీసీ, బహుజన సంఘాల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా కొత్తగూడెం ప్రాంతంలో నివసిస్తున్న వలస కుటుంబాల సమస్యలతో పాటు రజక వృత్తిదారుల సంక్షేమం కోసం ఇందిరాల దుర్గయ్య నిరంతరం కృషి చేశారని కొనియాడారు. రజకులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటిత శక్తిగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వృత్తిదారుల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి అవకాశాల పెంపు, సామాజిక న్యాయం కోసం ఆయన అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, తనదైన శైలిలో పోరాటాలు చేసిన నాయకుడిగా దుర్గయ్యకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇందిరాల దుర్గయ్య మరణం రజక వృత్తిదారులకు మాత్రమే కాకుండా బీసీ ఉద్యమానికి, బహుజన సమాజానికి తీరని లోటని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం, జాతీయ బీసీ



సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోడుమూరి సత్యనారాయణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెళ్ల శంకర్, భూపతి శ్రీనివాసరావు, రాజు గౌడ్ బండి, మెట్టెల సైదుబాబు, పుచ్చకాయల సాంబశివరావు, దాసరి సాంబశివరావు తదితర బీసీ, బహుజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఆధ్యాత్మిక సేవా మార్గంలో ఆదర్శ దంపతులు

**-మల్లెల నరసింహారావు దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు**

కొత్తగూడెం, మే 31:

శ్రీ వెంకటేశ్వర భ్రమరాంబిక దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా సేవలందిస్తూ ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న మల్లెల నరసింహారావు గారు, వారి సతీమణికి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా బహుజన నాయకులు కురిమెళ్ల శంకర్ మాట్లాడుతూ, మల్లెల నరసింహారావు దంపతులు పరస్పర ప్రేమ, అనురాగం, కుటుంబ విలువలు, సామాజిక బాధ్యతలతో ఆదర్శ దంపతులుగా నిలుస్తున్నారని అన్నారు. "ఎదిగే కొద్దీ ఒదగాలి" అనే నీతి సూత్రాన్ని ఆచరిస్తూ సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. దేవాలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో నరసింహారావు గారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదే సమయంలో సమాజ సేవ, కమ్యూనిటీ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ఈ దంపతులు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలతో నిండిమరెన్నో వివాహదినోత్సవాలు జరుపుకోవాలని, వారి దాంపత్య జీవితం శతమానం భవతి కావాలని కురిమెళ్ల శంకర్ హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.



# అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

తెలంగాణ పత్రిక దమ్మపేట మే 31





అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సంక ప్రసాద్, నూతన అధ్యక్షుడు కంచర్ల భాస్కర్ రావు, కార్యదర్శి తడికమల్ల చంద్రశేఖర్, కోశాధికారి ఉప్పల పవన్ కుమార్, ఉపాధ్యక్షులు మద్దు సత్యనారాయణ, సంకురాత్రి సతీష్, సొలస పుష్కర్ కుమార్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జూపల్లి రమణరావు, మోహన్ రెడ్డి, యూఎస్ ప్రకాశ్ రావు, కాసాని చంద్రమోహన్, సంక ప్రసాద్, డా. భూక్యా ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, జజ్జూరపు శ్రీరామ్ మూర్తి, గూడవర్తి వెంకటేశ్వరరావు, సున్నం సత్యనారాయణ, ఉస్మాన్, మోటూరి మోహన్, బుజ్జిబాబు, కలపాల బాబురావు, మానేపల్లి ప్రసాద్, బన్ను తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు తొలగించాలని

**-ఎక్సైజ్ సీఐ కు వినతి**



కామారెడ్డి ,మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోనివివిధ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై తక్షణ చర్యలు తీసుకొని వాటిని పూర్తిగా నిర్మూలించాలని కోరుతూ ఎర్వ వేణు దోమకొండ ఎక్సైజ్ సీఐ సుందల్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. సర్కిల్ పరిధిలోని ప్రతి గ్రామంలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నిర్వహించబడుతుండటంతో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, అధిక ధరలకు అమ్ముతున్నారని, దీనివల్ల కుటుంబ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవనానికి యువత బానిసలుగా మారుతూ వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా బెల్ట్ షాపుల వద్ద మద్యం సేవించే వ్యక్తుల కారణంగా మహిళలు, విద్యార్థులు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలుగుతుండటంతో పాటు సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వినతి పత్రంలో వివరించారు. ఈ నేపథ్యంలో గ్రామలలో నడుస్తున్న అక్రమ బెల్ట్ షాపులపై ప్రత్యేక దాడులు నిర్వహించి, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎక్సైజ్ శాఖను కోరారు. గ్రామలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అధికారులు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# అనుమానాస్పద స్థితిలో ఎలక్ట్రీషియన్ మృతి

కామారెడ్డి ,మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదు. ఎందుకు లిఫ్ట్ చేయడం లేదోనని ఇంటికి వెళ్లి చూస్తే తలుపులు మూసి ఉండడం.. లోపలి నుంచి దుర్వాసన రావడం చూసి ఒక్కసారిగా షాక్ అయ్యారు. తలుపులు బద్దలు కొట్టి తెరిచి చూస్తే మృతదేహం కుళ్లిపోయి కనిపించడం పురుగులు పారుతున్న ఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణానికి చెందిన బల్యాల సిద్ధ రాములు(47) కరెంట్ మెకానిక్‌తో పాటు, చిన్న చిన్న మైనర్ రిపేర్లు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడు రోజులుగా కనిపించకపోవడంతో కొందరు కస్టమర్లు ఆయన సెల్ కు ఫోన్ చేస్తూ ఉన్నారు. ఫోన్ చేస్తే ఎంతకు ఎత్తకపోవడంతో అత్యవసరంగా పని ఉన్నవారు ఇవాళ ఇంటికి వెళ్లి చూడగా అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. చనిపోయి మూడు నాలుగు రోజులు కావడం, డెడ్ బాడీ కుళ్ళిపోవడం, పురుగులు పారుతుండడం చూసి షాక్ అయ్యారు. ఈ విషయాన్ని చుట్టుపక్కల వారితో పాటు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు చుట్టుపక్కల వారు ముక్కు మూసుకొని ఇంట్లోకి వెళ్లి చూడగా మృతదేహం సిద్ధ రాములు దేనిని గుర్తించారు. ఇంట్లో ఖాళీ మందు సీసా బాటిళ్లతో పాటు సగం తాగిన బీరు సీసాలు కనిపించాయి. తాగుడుకు బానిస కావడం, ఎంత చెప్పినా తాగుడు మానకపోవడం, ఇల్లు గుల్ల చేస్తుండడంతో భార్య పిల్లలను వెంటబెట్టుకొని కొంతకాలం క్రితం పుట్టింటికి వెళ్ళిపోయింది. అనుమానాస్పద స్థితిలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని ఆటోలో కామారెడ్డి జిజిహెచ్ ఆసుపత్రిలో ఉన్న మార్చురీకి షిఫ్ట్ చేశారు.

# నిరుపేద వృద్ధులకు మూడు నెలల నిత్యవసర వస్తువుల పంపిణీ

**-హరిహర క్షేత్రం పోషణ సమితి ట్రస్ట్ నర్సింగాపూర్..**



వీణవంక ప్రతినిధి, మే 31( తెలంగాణ పత్రిక).

హరి హర క్షేత్రం నర్సింగపూర్ పోషక సమితి ట్రస్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని గుర్తించిన కొన్ని నిరుపేద కుటుంబాలకు, వృద్ధులకు మూడు నెలల నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా సహాయ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. అదేవిధంగా, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి విశిష్ట ప్రదర్శన చేసిన ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి అభినందించడం మా సంస్థకు గర్వకారణం. వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమానికి సహకరించి, మాకు అండగా నిలిచిన హరి హర క్షేత్రం దేవాలయ కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు, దాతలకు, గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు మీ ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉండాలన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 31




జూన్ 01 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## గంగారంలో మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు

**-మూఢనమ్మకాలను నమ్మి, తమ ప్రాణాలను బలి చేసుకోవద్దు**

**-గంగారం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ టీ. కోటేశ్వర్ రావు ఆధ్వర్యంలో**



గంగారం మండల ప్రతినిధి:-మే 31. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రంలో... రోడ్డు భద్రత నియమాలను క్రమం తప్పకుండా ప్రజలందరూ పాటించాలని, అందులో భాగంగా, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ లను ధరించాలని, తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను రోడ్డున పడకుండా చూసుకోవలసిన బాధ్యత మీపైనే ఉందని గుర్తు చేశారు. సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోకుండా తగు జాగ్రత్తలతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో ఎక్కువ ప్రజలు అందరూ మూఢనమ్మకాల ఊబిలో పడి కూరుకు పోతున్నారని, ఒక వ్యక్తి అనారోగ్యానికి గురైనప్పుడు మంత్రాలు, చేతబడి, భానుమతి ఎవరో చేశారనే పలు విధాల నిపంతో రకరకాల ప్రయత్నాలు చేస్తూ, ఆరోగ్యాన్ని క్షీణించేంతవరకు ఆగచాట్లు పడుతూ.. తమ ప్రాణాలను గ్రామ ప్రజలు బలి చేసుకుంటున్నారని, ఇలాంటి మూఢనమ్మకాలను గుడ్డిగా నమ్మవద్దని తెలియజేశారు. నేటి యువత గంజాయి, గుట్కాలు, కో కైన్ వంటి బారినపడి, అసాంఘిక కార్యక్రమాలకు పాటుపడుతూ... దేశ సమగ్రతకు ముప్పు చేస్తున్నారని, అందుకే నేటి యువత తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక దృష్టిని సారించి, నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా, నేటి యువతే దేశానికి రేపటి వెన్నెముక అనే విషయాన్ని గుర్తు చేస్తూ.. దేశ భవిష్యత్తు ఉన్నతికి పాటుపడే విధంగా యువతను వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతతో తీర్చిదిద్దాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలోని కళాకారుల చేత, సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించి, ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళా ప్రదర్శన ద్వారా అవగాహనను ప్రజలకు కల్పించారు. తదానంతరం పోలీస్ శాఖ వారు మాట్లాడుతూ.. కళా ప్రదర్శనను తిలకించిన ప్రజలందరూ నేటి నుండైనా ఇలాంటి మూఢనమ్మకాలపై విశ్వాసాన్ని ప్రదర్శించవద్దని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ సర్పంచ్ బెజ్జం రాము, పోలీస్ సబ్ సబ్ ఇన్స్పెక్టర్ టి కోటేశ్వరరావు , పోలీసు శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఏడు స్లాబులు. ఆరు అంతస్తులు. పట్టణ ప్రణాలిక అధికారుల కళ్లు మూసుకుపోయాయా

**-మాదాపూర్ సర్కిల్ మాత భువనేశ్వరి లేఅవుట్‌లో నిర్మాణ మాఫియా రెచ్చిపోతుంది**

**-ప్రభుత్వ వ్యవస్థలకే సవాల్ విసురుతున్న అక్రమ నిర్మాణదారులు**

**-అధికారుల మౌనంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మే 31,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి మాదాపూర్ సర్కిల్-50లో అక్రమ నిర్మాణాలు అడ్డూఅదుపు లేకుండా విస్తరిస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యంగా మాత భువనేశ్వరి లేఅవుట్ ప్రాంతంలో 200 గజాలలో అనుమతులకు విరుద్ధంగా ఏడు స్లాబులతో ఆరు అంతస్తుల భారీ భవనం నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కళ్లుమూసుకుని వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది. ప్రభుత్వ నిబంధనలు, పట్టణ ప్రణాళిక చట్టాలు, పర్యావరణ నియమాలు అన్నీ పక్కనపెట్టి నిర్మాణ మాఫియా బహిరంగంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణం ఒక్కరోజులో ఎదగదని, పునాదుల నుంచి స్లాబుల వరకు అధికారులకు సమాచారం లేకుండా ఇంత భారీ నిర్మాణం సాధ్యం కాదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మాదాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ బాలకృష్ణ స్వయంగా ఫీల్డ్ అధికారిలా తిరిగిన ఇలాంటి అక్రమ నిర్మాణాలు నిర్భయంగా కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. సర్కిల్ కొత్తగా ఏర్పడిన తర్వాత అక్రమ నిర్మాణదారులు మరింత బరితెగించి వ్యవహరిస్తున్నారని, అధికార యంత్రాంగం పూర్తిగా చేతులెత్తేసిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసి పేర్లు మారినా, హోదాలు మారినా, అక్రమ నిర్మాణాలపై అధికారుల వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. చట్టాలను గాలికొదిలేసి నిర్మాణాలు కొనసాగిస్తున్న వారిని ఎవరు ప్రోత్సహిస్తున్నారు? ఎవరి అండతో ఈ దౌర్జన్యం సాగుతోంది?, అంటూ ప్రజలు మండిపడుతున్నారు. పచ్చని ప్రకృతిని కాంక్రీట్ అడవిగా మార్చేస్తున్న నిర్మాణ మాఫియా పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో నగర నిర్మాణ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉందని పట్టణాభివృద్ధి నిపుణులు హెచ్చరిస్తున్నారు. చెరువులు, కాలువలు, ప్రభుత్వ స్థలాలు, నివాస ప్రాంతాలు అన్న తేడా లేకుండా అక్రమ నిర్మాణాలు విస్తరిస్తుండటంతో ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తమవుతోంది. అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై పనిచేస్తున్న అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి, సస్పెన్షన్‌తో పాటు కఠిన శిక్షలు విధించేలా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ప్రజా సంఘాలు, ప్రకృతి ప్రేమికులు, ప్రజా శ్రేయస్సు కోరే నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



అక్రమ నిర్మాణదారులకు మాత్రమే కాదు.. వారికి సహకరించే అధికారులకు కూడా వెన్నులో వణుకు పుట్టించేలా చట్టాలు ఉండాలి. లేకపోతే హైదరాబాద్ నగరం మొత్తం అక్రమ నిర్మాణాల గూటిగా మారే ప్రమాదం ఉంది, అని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం

**-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల డిమాండ్ పెరిగింది**

**-ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు**

**-ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-పెద్దపల్లి బస్ డిపో స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు**

పెద్దపల్లి, ప్రతినిధి మే31 ( తెలంగాణ పత్రిక )





పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని, ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కార్మికులు అనవసర ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 31



సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతులు పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 30.05.2026 న బదిలీ మీద వచ్చిన ఇద్దరు పోలీసు అధికారులు ఈరోజుతో వారి యొక్క పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం జరిగింది. పోలీసు శాఖలో ఎన్నో ఎళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవి విరమణ పొందుతున్న అధికారులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖకు తమ సేవలను అందించి పదోన్నతి పొంది బదిలీ మీద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఇకపై తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన అధికారుల వివరాలు సబ్ ఇన్స్పెక్టర్ కొదిరిపాక సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ జెడల సాధయ్య ఇరువురు తమ సేవలను 38 సంవత్సరాలు పోలీసు శాఖకు అందించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధితో ప్రజా రవాణా సేవలు మరింత మెరుగుపడతాయి

-గోదావరి పుష్కరాలు--2027కు భారీ స్థాయిలో ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పిస్తాం

-మహిళలకు 310 కోట్లకు పైగా జీరో టికెట్లు జారీ చేశాం

-త్వరలో పెద్దపల్లి బస్ డిపో ప్రారంభం.

-మంథని బస్టాండ్‌లో రూ.93 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు

పెద్దపల్లి , ప్రతినిధి మే-31 ( తెలంగాణ పత్రిక )





మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధితో ప్రజా రవాణా సేవలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మంథని మున్సిపాలిటీ పరిధిలోని మంథని బస్టాండ్‌లో రూ.93 లక్షల వ్యయంతో చేపట్టనున్న అదనపు ప్లాట్‌ఫారాలు, ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గోదావరి పుష్కరాలు--2027 నిర్వహణ కోసం ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని నియమించిందని, కుంభమేళాను తలపించే స్థాయిలో పుష్కరాలు నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కోట్లాది మంది భక్తులు పుష్కరాలకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామం నుంచి పుష్కర క్షేత్రాలకు చేరుకునేలా ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు బస్టాండ్లను ఆధునీకీకరించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సమ్మక్క--సారలమ్మ జాతరకు ఏర్పాటు చేసిన తరహాలోనే పుష్కరాల సందర్భంగా ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతామని తెలిపారు.గత పదేళ్లలో కొత్త బస్సుల కొనుగోలు, నియామకాలు, డిపోల ఏర్పాటు వంటి అంశాలను విస్మరించారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టిందన్నారు. కొత్త బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకాలు, డిపోల ఏర్పాటు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఇప్పటివరకు దాదాపు 310 కోట్ల జీరో టికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తుండగా, బస్సులు దాదాపు 35 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించే దిశగా బస్సుల ఫ్రీక్వెన్సీ పెంచుతున్నామని చెప్పారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గుర్తింపు సంఘాల ఎన్నికల అనంతరం కార్మిక ప్రతినిధులతో చర్చించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. కార్మికులు అపోహలు నమ్మవద్దని మంత్రి సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని బస్టాండ్‌లో రెండు అదనపు ప్లాట్‌ఫారాల నిర్మాణానికి రూ.74 లక్షలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.19 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం బస్టాండ్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, కాళేశ్వరం దేవస్థాన అభివృద్ధిలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.దశాబ్దాలుగా ప్రజల ఆకాంక్షగా ఉన్న పెద్దపల్లి బస్ డిపో ఏర్పాటు త్వరలోనే సాకారం కానుందని, మంథని బస్టాండ్ ఆధునికీకరణతో పాటు పెద్దపల్లి బస్ డిపోను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో రవాణా శాఖ మంత్రి, ఇతర మంత్రులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల అనంతరం కార్మిక ప్రతినిధులతో చర్చించి ఆర్టీసీ విలీన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ ,రీజనల్ కరీంనగర్ మేనేజర్ రాజు, డిప్యూటీ ఆర్.యం.(ఎం) మల్లేశం, డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్, ఆర్డిఓ సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి కుట్ర కిడ్నాప్

-ఈజీ మనీ వ్యామోహంలో పడిపోతున్న యువత..

కామారెడ్డి, మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సాధారణంగా ఏదైనా ఒక పెద్ద నేర కుట్ర భగ్నమైనప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, బాధ్యతగా వ్యవహరించాలి అని పోలీసులు ప్రకటనలు జారీ చేయడం సర్వసాధారణం. కానీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో వెలుగుచూసిన అంతరాష్ట్ర కిడ్నాప్ ముఠా ఉదంతం మాత్రం.. కేవలం ప్రజలనే కాదు, జిల్లా పోలీస్ నిఘా విభాగాన్ని కూడా మరింత అలర్ట్ అవ్వాలని గట్టిగా హెచ్చరిస్తోంది. పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ తుపాకులు జిల్లా సరిహద్దుల్లోకి అంత సులభంగా చొరబడుతున్నాయంటే, నేరగాళ్ల నెట్‌వర్క్ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కేసులో అత్యంత ఆందోళనకరమైన అంశం ఆయుధాల అక్రమ రవాణా. స్థానిక నిందితులు మహారాష్ట్రలోని నాందేడ్, నయ్‌గావ్ ప్రాంతాల ముఠాతో చేతులు కలిపి, కేవలం రూ. 30 వేలకే ప్రాణాంతక తుపాకీని, రబ్బర్ బుల్లెట్లను కామారెడ్డి జిల్లా సరిహద్దుల దాకా తీసుకురాగలిగారు. మహారాష్ట్ర సరిహద్దులకు దగ్గరగా ఉండే కామారెడ్డి లాంటి జిల్లాల్లోని అంతరాష్ట్ర రహదారులపై, చెక్ పోస్టుల వద్ద నిఘా ఎంత బలహీనంగా ఉందో చెప్పడానికి ఈ ఘటనే ఒక ఉదాహరణ. కేవలం వాహనాల సాధారణ తనిఖీలతో సరిపెట్టకుండా, పొరుగు రాష్ట్రాల పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక కన్ను పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ కిడ్నాప్ కుట్రకు ప్లాన్ వేసిన ప్రధాన సూత్రధారి నిట్టు నర్సింగా రావుపై గతంలోనే తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు ఉంది. ఒక హిస్టరీ షీటర్, పాత నేరస్థుడు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఏం చేస్తున్నారని గమనించకపోవడం మన పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు యువకులు చర్చించుకుంటున్నారు..

# పెన్షనర్లు ఆందోళన వద్దు పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల మే 31 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదు రహిత వైద్య చికిత్స అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన డిజిటల్ హెల్త్ కార్డుల గురించి ఆందోళన వద్దని, ఒక ప్రత్యేకమైన ట్రస్ట్ ఏర్పాటు చేసి డిజిటల్ హెల్త్ కార్డులను అందించనున్నారని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ భవన్లో పదవీ విరమణ ఉద్యోగులను, అధికారులను హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రత్యేక ట్రస్ట్ ను ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ పేరిట ఏర్పాటు చేసి దీని ద్వారా డిజిటల్ కార్డులు అందించి నగదు రహిత వైద్య చికిత్సలు అందించనున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ పథకంను జూన్ 2 న ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నదన్నారు. పెన్షనర్లు ఎలాంటి ప్రొఫార్మాలు నింపాల్సిన అవసరం లేదని,దీనికి ఎలాంటి కాలపరిమితి లేదని, పెన్షనర్లు ఎలాంటి ఆందోళన పడవద్దని, ఇటీవల రిటైర్డ్ అయినవారు తమ హెల్త్ కార్డులను ప్రస్తుత పద్ధతి లోనే పొందవ చ్చని సూచి ంచారు. ఈ సమా వేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మ ంత్ రెడ్డి,కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,ఉపాధ్యక్షులు వి. ప్రకాష్,ఎం.డి.యాకూబ్, ఆర్గానైజింగ్ కార్యదర్శులు కే. సత్యనారాయణ,బొబ్బటి కరుణ, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి.రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, కార్యదర్శి దుబ్బే శం, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఈ హెచ్ ఎస్ కోసం 1.5% వేతనాన్ని బలవంతంగా మినహాయింపు చేయడాన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుంది.

-టి పి టి ఎఫ్ జిల్లాఅధ్యక్షులు చింతల. లింగం

కామారెడ్డి ,మే 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విధివిధానాలు రూపొందించకుండా మినహాయించిన వేతనాన్ని. ఉద్యోగుల ఎకౌంటుకు జమ చేయాలి అని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంప్లాయిస్ ఆరోగ్య పథకం కోసం ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఒకటి పాయింట్ ఐదు శాతం మినహాయిస్తూ పేస్లిప్స్ జనరేట్ చేశారు. ఆరోగ్య పథకానికి సంబంధించి విధివిధానాలు రూపొందించకుండా, కనీసం డ్రాయింగ్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం దొడ్డిదారిన ఉద్యోగుల వేతనం నుండి 1.5 శాతం మినహాయింపు చేయడాన్ని టి పి టి ఎఫ్పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము అని వారు పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఏ హాస్పిటల్స్ లో ఈ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తున్నారనే స్పష్టత లేదు. భార్యాభర్తలు ఉద్యోగులైన సందర్భాలలో, తల్లిదండ్రులు ఉద్యోగులైన సందర్భాల్లో, వేతన మినహాయింపులు ఏ విధంగా చేస్తారనే నిబంధనలు రూపొందించకుండానే ప్రతి ఉద్యోగం నుండి మినహాయింపు చేశారు. ఇది అక్రమమైన చర్యగా భావిస్తున్నాము. హెల్త్ కార్డులు జారీ చేయకుండా, టీచర్ల సమ్మతి తీసుకోకుండా మినహాయించిన 1.5 శాతం వేతనాన్నీ ఉద్యోగుల ఎకౌంటుకు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.లేనట్లయితే ప్రభుత్వ అసంబద్ధ విధానాల పైన టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-15 ఏళ్ల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న పూర్వ ద విద్యార్థులు

-ఉపాధ్యాయులకు ఘన సన్మానం

-బాల్య స్నేహాలను మళ్లీ పునరుద్ధరించిన మాజీ విద్యార్థులు

-సంతోషోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసిన ఆత్మీయ సమ్మేళనం

యాచారం మే 31 (తెలంగాణ పత్రిక ):-



యాచారం మండలం నందివనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (2010--2011 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం డిఎస్ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు.15 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. విద్యార్థి ధశ ఎంతో అమూల్యమైనది మధురానుభూతి కలిగినది అని పూర్వ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమలో మరో మారు వ్యక్తిగత పరిచయాలు వృత్తి వారి జీవన విధానం తదితర అంశాలను పరిచయంతో పాటు చర్చించుకున్నారు. అనంతరం చిన్ననాటి జ్ఞానపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు వంశీకృష్ణ, ధనంజయ, కొండయ్య,ప్రతాప్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నరసింహ, సంతోష్, రవికుమార్, గోపాల్, మల్లీశ్వరి, సులోచన, దైవపుష్ప, నాగమణి, శ్రీలత ను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దీంతో పూర్వ విద్యార్థుల సందడితో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది. వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఒకే చోట కలుసుకోవడం విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు... ఎంతో ఆధ్యాత్మికతతో పాటు ప్రజలు చాలా వినయం విధేయత సంస్కారం సౌమ్యులు అని అన్నారు. విద్యార్థి దశలోనే అని అనుభవాలు అనుభూతులు కలుగుతాయి అని అన్నారు. ఉపాధ్యాయులనే కాదు నేడు సమాజంలో తలిదండ్రులను విస్మరిస్తున్నారని అలా చేయకుండ వారిని ప్రేమ అభిమానం గౌరవం తో గౌరవించాలి. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు తమ కుటుంబాలతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచుకోవడం,స్నేహితులతో ఆత్మీయ సంభాషణలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నీలోజిపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 31, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుసుమ మహేందర్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, వార్డు సభ్యులు గూడ బాలకిషన్, ఆవుల మల్లయ్య, గ్రామ పెద్దలు అనుముల దేవయ్య, మూసుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి, ప్రజల సుఖశాంతులు, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.గ్రామ ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు బొడ్రాయి పండుగలు ప్రతీకగా నిలుస్తాయని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్ ని పరామర్శించిన గౌడ సంఘ నాయకులు

జగిత్యాల మే 31 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న గోడిశెల రాజేశం గౌడ్ ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, వారికి దిశనిర్దేశం చేయాలని నిండు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. అంతర్గాం గ్రామ వాస్తవ్యులు అన్న కుమారులు గోడిశెల శ్రీనివాస్ గౌడ్ (రా×జ), గోడిశెల మనోహర్ గౌడ్, గోల్లపెల్లి ధర్మయ్య గౌడ్, గౌడ సంగం అధ్యక్షులు జోగిన్‌పెల్లి రాజేష్ గౌడ్, బండారి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడిలో పౌర్ణమి అన్నప్రసాద వితరణ

కేకే విరాట్ ఆసుపత్రి వైద్య దంపతులకు సన్మానం



ఇల్లంతకుంట, ఏప్రిల్ 31 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో ప్రతి పౌర్ణమికి సుదుగోని వంశస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లంతకుంట గ్రామానికి చెందిన కేకే విరాట్ ఆసుపత్రి వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు జనరల్ సర్జరీ & యూరాలజిస్ట్ డాక్టర్ సురేష్ గౌడ్ కేకే విరాట్, ప్రసూతి & స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ సప్న దంపతులు హాజరయ్యారు.విచ్చేసిన డాక్టర్ దంపతులను ఇల్లంతకుంట అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని అలయన్స్ క్లబ్ సభ్యులు కోరగా, డాక్టర్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ, త్వరలోనే తన సొంత గ్రామం ఇల్లంతకుంటలో అలయన్స్ క్లబ్, తమ కేకే విరాట్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బండారి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బాలరాజు, సభ్యులు బొంగొని సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కీసరి కనకయ్య, దినేష్, అంతటి తిరుపతి, మహేందర్, , సుదుగోని వంశస్థులు, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదం.. జరిగితేనే పట్టించుకుంటార

-రోడ్డుకు అనుకోని విద్యుత్ డబ్బా

ముధోల్: 31మే(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా వద్ద హైమాస్ లైట్ స్తంభానికి విద్యుత్ అనుసంధాన డబ్బా ప్రమాదకరంగా రోడ్డుకు అనుకోని కింది స్థాయిలో ఉండడంతో ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా అన్నట్టు విద్యుత్ అధికారులు పనితీరు కనిపిస్తుంది.



ఈ చౌరస్తా మార్గాన ప్రతిరోజు గ్రామస్తులు పనుల నిమిత్తం వెళ్తుంటారు. విద్యుత్ ఆన్ ఆఫ్ డబ్బా రోడ్డుకు అనుకొని ఉండడంతో ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, గ్రామస్తులు, మూగ జీవాలు ఏ మాత్రం పొరపాటున విద్యుత్ డబ్బాకు తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ డబ్బాను ఎత్తులో బిగించి డోర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మేరు సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే






జగిత్యాల మే 31 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల పట్టణ మేరు సేవా సంఘం లో మేరు సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య అనంతరం అతిథులను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్ ,సంఘం అధ్యక్షులు రాపర్తి వినోద్ ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్ ఉప అధ్యక్షులు సత్యనారాయణ సహాయ కార్యదర్శి రాయిళ్ళ శ్రీదర్ కోశాధికారి గట్ల శ్రీకర్ మాజీ అధ్యక్షుడు మల్లేశం పట్టణ నాయకులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన వ్యక్తి దారుణ

కామారెడ్డి, మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇంట్లోనుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బండారి రాజిరెడ్డి(55) ఈ నెల 29 న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వాళ్లకు ఫోన్ చేసి అడిగినా, బంధువుల వద్ద ఆరా తీసినప్పటికి రాజిరెడ్డి ఆచూకీ లభించలేదు. దాంతో శనివారం రాజిరెడ్డి కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రాజిరెడ్డికి గ్రామానికి చెందిన ఓ కుటుంబంతో భూ తగాదాలు కొనసాగుతున్నట్టుగా పోలీసుల దర్యాప్తులో తేలింది. అదే సమయంలో శనివారం సాయంత్రం గ్రామ శివారులోని ఓ ఫంక్షన్ హాలు సమీపంలోని వ్యవసాయానికి బావిలో రాజిరెడ్డిని హత్య చేసి పూడ్చిపెట్టినట్టు పోలీసులు గుర్తించారు. రాజిరెడ్డి హత్యతో గ్రామంలో ఉద్రిక్త పరిస్తితులు నెలకొన్నాయి. డీఎస్పీ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు మధ్య బావిలో నుంచి శనివారం అర్ధరాత్రి రాజిరెడ్డి మృతదేహాన్ని పోలీసులు బయటకు తీశారు. భూ తగాదాల నేపథ్యంలోనే రాజిరెడ్డి హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమాని స్తున్నారు. విచారణ కొనసాగి తుందని, త్వరలో పూర్తి



వివరాలు వెల్లడి స్తామని డిఎస్పీ తెలిపారు. కాగా హత్యకు పాల్పడిన నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం.

# జిల్లా పెరిక సంఘం ఆధ్వర్యంలో

-ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం

కామారెడ్డి, మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వశిష్ట డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారంజరిగిన పెరికకుల సంఘం జిల్లా అధ్యక్షులు పోతరాజు వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పెరిక కులం కామారెడ్డి జిల్లా కు చెందిన ఎస్ ఎస్ సి , ఇంటర్మీడియట్, ఐసెట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం కార్యక్రమం నిర్వహించిన పెరిక సంఘం రాష్ట్ర , జిల్లా నాయకులు శాలువా మెమెంటో లో తో ఘనంగా సన్మానించడం జరిగిందిమరియు వెయ్యి రూపాయలు నగదు బహుమతి అందించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆటలు మరియు ఇతర రంగాల్లో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడేలా మంచి స్థానంలో ఉండాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ముత్తినేని వీరయ్య వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, లక్కర్స్ ప్రభాకర్ వర్మ పెరిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, నిజామాబాద్ జిల్లా పెరుక సంఘం అధ్యక్షుడు మైదం రాజన్న, జిల్లా సాంస్కృతిక విభాగ కన్వీనర్ బాల ప్రసాద్ పాల్గొన్నారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్ల భాస్కర్, ముఖ్య సలహాదారు మర్రి శేఖర్ జిల్లా ప్రచార కార్యదర్శి నరెడ్ల లింగం,ఉపాధ్యక్షులు నల్లపు రమేష్, ముఖ్య సలహాదారు భూసాని సత్యనారాయణ,దోమకొండ



మాజీ ఎంపిటిసి నల్లపు శ్రీనివాస్, దోమకొండ మాజీ ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, పెద్ద చక్కెరగా గ్రామ వార్డు సభ్యురాలు సురేఖ,కామారెడ్డి పట్టణ పెరిక సంఘ అధ్యక్షులు మద్ద మల్లేశం, సంఘం నాయకులు బసవలింగం, గంగరాజు చక్రపాణి కిష్టయ్య రాజు తిరుపతి, ఆయా గ్రామాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం 9వ ప్యాకేజ్ బట్టల చెరువు పనులను పరిశీలించిన బిజెపి మండల నాయకులు

-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కాలేశ్వరం 9వ ప్యాకేజీ బట్టల చెరువు పనులను బిజెపి నాయకులు పరిశీలించారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ కాలేశ్వరం 11వ ప్యాకేజీ పనులు పూర్తిచేసుకుని మధ్య మానేరు నుండి మల్లన్న సాగర్ కు నీటిని తరలిస్తా ఉంటే సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి కేటి రామారావు అసమర్థత వల్ల కాలేశ్వరం 9వ ప్యాకేజీ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి అన్నారు కెసిఆర్ నదులకు నడక నేర్పిన నాయకుడు అయితే మరి ఎమ్మెల్యే కేటీ రామారావు మీరు దేనికి నడక నేర్పారో తెలుపాలని ప్రశ్నించారు ఇప్పటివరకు కాలేశ్వరం 9వ ప్యాకేజ్ పనులకు వెయ్యి కోట్లకు పైన ఖర్చు అయినా ఏ ఒక్కనాడు కూడా రివ్యూ నిర్వహించలేదని అన్నారు కేటి రామారావుకి రైతులు పైన, ప్రజలు పైన



ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి సిరిసిల్ల ఎమ్మెల్యే నీ అని మరిచి రాష్ట్రం మీద పడి కారు కూతలు కూస్తూ పబ్బం గడుపుతున్నాడని అన్నారు. కాలేశ్వరం తొమ్మిదవ ప్యాకేజీ పనులు పూర్తి చెయ్యలేని వ్యక్తి సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తి రైతులకు, ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు వచ్చి తొమ్మిదవ ప్యాకేజీ పనులు పూర్తి చేస్తామని మాట ఇచ్చి మర్చిపోయారు ప్రజల కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెల్లింది బాధ్యతను గాలికి వదిలేసి



పనులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటివరకు తట్టెడు మట్టిని తీయక పోవడం కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేసి ప్రజలకు సాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ తిరుపతి శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ చారి దేవా గౌడ్ బాలయ్య పూల్యా నాయక్ స్వామి దేవేందర్ నాయక్ సత్యం నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలి

-అపరెల్ పార్క్, గోదాముల్లో అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాల్సి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్న్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 31, తెలంగాణ పత్రిక

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపరెల్ పార్క్ లో పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, కార్మిక శాఖ అధికారులు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అపరెల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ ను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన గన్ని సంచులు ముందస్తుగా



తెప్పించాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యం తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్



ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సహకార శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గమ్మ దీవించమ్మ

-వన దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు
-మంజీరా లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు
-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల వన దుర్గమ్మ క్షేత్రం

పాపన్నపేట, మే 31:(తెలంగాణ పత్రిక)





ఎటు చూసినా జనమే జనం అందరిలో భక్తి భావం ఆధ్యాత్మిక వాతావరణం దేశంలోనే రెండవ వనదుర్గా మాత ఆలయంగా జనమేజేయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్ అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న ఏడుపాయల్లో ఒక్కటైన నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మ దీవించవమ్మా అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# కొండగట్టు గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులకు మౌలిక వసతులు కల్పించాలి

-ఆవుల లక్ష్మారెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 31, తెలంగాణ పత్రిక

కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రంలో ప్రతి పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, గూడ రాజు, ఎర్ర అనిల్ రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వారు మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన గిరి ప్రదక్షిణ స్ఫూర్తితో కొండగట్టులో ప్రతి పౌర్ణమి నాడు వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్, దేవస్థానం ఈవో, ప్రజాప్రతినిధులు గిరి ప్రదక్షిణ అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ, భక్తులకు అవసరమైన మౌలిక వసతులు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని పేర్కొన్నారు.ప్రతి పౌర్ణమికి సుమారు 50 వేల మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్న నేపథ్యంలో మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గిరి ప్రదక్షిణ మార్గంలో చెట్ల నీడ లేకపోవడం, సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల భక్తులు ఎండలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.అందువల్ల గిరి ప్రదక్షిణ మార్గంలో సీసీ రోడ్డు నిర్మించాలని, అది సాధ్యం కాకపోతే కనీసం మట్టి రహదారిని ఏర్పాటు చేసి భక్తుల రాకపోకలకు అనుకూలంగా మార్చాలని కోరారు. అలాగే మార్గమంతా తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, విశ్రాంతి కేంద్రాలు, చెట్ల పెంపకం వంటి సౌకర్యాలను కల్పించాలని జిల్లా యంత్రా ంగం, దేవస్థాన అధికారులు, ప్రజాప్రతి నిధులను విజ్ఞప్తి చేశారు. భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగు తున్నందున కొండగట్టు గిరి ప్రదక్షిణను మరింత సౌకర్యవ ంతంగా నిర్వహిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు



# సీఎంఆర్ఎఫ్. చెక్కుల పంపిణీ

-గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో

గంగారం మండల ప్రతినిధి:- మే 31. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) చెక్కులను గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా సూచనల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో.. గంగారం మండలంలో దుబ్బ గూడం గ్రామానికి చెందిన గోపు భరత్ కు 35వేల రూపాయల చెక్కును, పోనుగొండ్ల గ్రామానికి చెందిన పేరామ్ చరణ్ తేజ కు 60 వేల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముడిగే వీరభద్ర పోతయ్య, గుంట రామారావు, జెజ్జరి రాము, పూనెం సంధ్య సందీప్, పార్టీ అధికార ప్రతినిధి బూర్కా యాదగిరి, మండల నాయకులు శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఏడి బాపురెడ్డి సేవలు చిరస్మరణీయం

-రిటైర్మెంట్ సన్మాన సభలో కంచర్ల రవి గౌడ్ ప్రశంసలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 31, తెలంగాణ పత్రిక

ఆర్టీసీ ఏడి బాపురెడ్డి గారి పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ పాల్గొని ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాట్లాడిన కంచర్ల రవి గౌడ్, బాపురెడ్డి గారు ఆర్టీసీ సంస్థలో సుదీర్ఘకాలం పాటు అత్యంత నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగ జీవితమంతా అంకితభావంతో పనిచేసి సహోద్యోగులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.పదవీ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతలకు ముగింపు మాత్రమేనని, సమాజానికి సేవ చేయాలనే తపనకు ముగింపు కాదని అన్నారు. బాపురెడ్డి గారు తమ అనుభవం, సేవా దృక్పథంతో భవిష్యత్తులో కూడా సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం బాపురెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# వరి కొయ్యలను కాల్చవద్దు

-వ్యవసాయ అధికారిని మణిదీపిక

కామారెడ్డి ,మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని గ్రామాలకు చెందిన రైతులు పంట వ్యర్థాలను వరి కోసిన తర్వాత వరి కొయ్యలను కాల్చవద్దని మండల వ్యవసాయ అధికారి మణిదీపిక రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట కోసిన తర్వాత వరి కొయ్యలు ఇతర పంట వ్యర్థాలు కాల్ చేసి భూములను పాడు చేసుకోవద్దని ఆమె సూచించారు వాడి కొయ్యలను కాల్ చేయడం వలన నేలలో ఉన్న సాగుకు ఉపయోగకరమైన సూక్ష్మజీవులు ఇతర జీవ పోషకాలు నశించి భూమి నిస్సారం అవుతుందన్నారు. సూక్ష్మజీవులు భూమిలో వేసిన యూరియా డిఏపి పొటాష్ తదితర ఎరువులను మొక్కకు గ్రహించే రూపంలోకి మార్చుతాయి అందుకే పంటలు కోసిన తర్వాత వరి కొయ్యలను వ్యర్థాలను కాల్చకూడదని ఆమె రైతులకు సూచించారు.

## పిడుగుపాటుకు భార్యాభర్తలు మృతి

రెబ్బెన మే 31 (తెలంగాణ పత్రిక)



మండలంలోని కైరిగూడ గ్రామపంచాయతీలో వ్యవసాయ పనుల నిమిత్తం చేలు చేన ంలోకి వెళ్లిన ఇద్దరూ ఆదివారము పిడుగుపాటులో అక్కడికక్కడే మృతి చెందారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో చేనులో పత్తికి సంబంధించిన పుల్లలు వేరే అందుకు వెళ్లిన వారికి వాతావరణ పరిస్థితి అప్పటికప్పుడే మారి పిడుగు పడడంతో టేకం భీమ్రావు, టేకం రాజా బాయ్ అక్కడికక్కడే మృతి చెందారు. భార్యాభర్తలు ఇద్దరు మరణించడంతో కైరిగూడ లో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే ఖండన

-మెదక్ మాజీ ఎమ్మెల్యే పి. శశిధర్ రెడ్డి

పాపన్నపేట,మే 31:(తెలంగాణ పత్రిక)




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పీ.శశిధర్ రెడ్డి ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుడు,ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఓ మంత్రిని టార్గెట్ చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరచడం ఆయన అవి వేకానికిని దర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయటం చేతగాక ప్రతి పక్ష నాయకులపై నోటి దురుసుతో కించ పర్చటం తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఈలాంటి వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర ప్రజానీకం గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం అసమర్థత పాలనపై బావ బావ మరుదులు,మాజీ మంత్రులు కేటిఆర్,హరీష్ రావు లు కృష్ణార్జునల వలె కాంగ్రెస్ కౌరవ పాలనపై యుద్ధం చేస్తూ ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ మన్ననలు పొందుతూ ప్రతీ గ్రామంలో బి ఆర్ ఎస్ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. వచ్చి ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దెనెక్కడం ఖాయమని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

## నీలోజిపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 31, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుసుమ మహేందర్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, వార్డు సభ్యులు గూడ బాలకిషన్, ఆవుల మల్లయ్య, గ్రామ పెద్దలు అనుముల దేవయ్య, మూసుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి, ప్రజల సుఖశాంతులు, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.గ్రామ ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు బొడ్రాయి పండుగలు ప్రతీకగా నిలుస్తాయని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# నీలోజిపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 31, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుసుమ మహేందర్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, వార్డు సభ్యులు గూడ బాలకిషన్, ఆవుల మల్లయ్య, గ్రామ పెద్దలు అనుముల దేవయ్య, మూసుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి, ప్రజల సుఖశాంతులు, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.గ్రామ ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు బొడ్రాయి పండుగలు ప్రతీకగా నిలుస్తాయని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా అంబేద్కర్ సంఘాల ఉపాధ్యక్షులు బండ రమేష్





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట లింగన్నపేట మధ్య గల మానేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా అంబేద్కర్ సంఘాల ఉపాధ్యక్షులు బండ రమేష్ కోరారు ఆయన మాట్లాడుతూ వానాకాలం మొదలు అయింది బ్రిడ్జి పనులు త్వరగతిన పూర్తి అయ్యేలా సగటు కాంట్రాక్ట్ చొరవ తీసుకోవాలని పనిలో వేగవంతం పెంచాలని అన్నారు వర్షాలు కురిసినట్లయితే తాత్కాలిక మట్టి రోడ్డు కొట్టుకపోయి రవాణా స్తంభించి మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని గతంలో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి ఏర్పడిందని ముఖ్యంగా విద్యార్థులకు వ్యాపారస్తులకు మండల పని నిమిత్తం వివిధ గ్రామల నుండి వచ్చే ప్రజలకు రాకపోకలు అంతరాయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని బ్రిడ్జ్ పనులు పూర్తయ్యేలా చూడాలని బండ రమేష్ కోరారు.

# వైద్యురాలిగా ఎదిగిన కూలి బిడ్డ నేతగాని ఉదయశ్రీ

-సన్మానించిన బిజెపి జిల్లా నాయకుడు జాడి సారయ్య!

కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 31. తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, కష్టపడి చదివి ఎంబీబీఎస్ పూర్తి చేసిన మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం కు చెందిన డాక్టర్ నేతకాని ఉదయశ్రీని, బిజెపి జిల్లా నాయకుడు జాడి సారయ్య ఘనంగా సన్మానించారు. కూలి పనులు చేసుకుంటూ.. కూతురిని వైద్యురాలిని చేసిన శ్రీనివాస్, పావని దంపతుల కృషిని, ఉదయశ్రీ పట్టుదలను సారయ్య కొనియాడారు. పేద విద్యార్థులకు ఉదయశ్రీ ప్రయాణం గొప్ప స్ఫూర్తి అని ఆయన అన్నారు.

# వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం

-మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూరు, మే 31(తెలంగాణ పత్రిక):



వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామని నంగునూరు వ్యవసాయ విపణి చైర్మన్ దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆదివారం రైతులతో సమావేశం నిర్వహించారు. మండలంలో వడ్ల కొనుగోళ్లు 90 శాతం పూర్తి అయ్యాయని రైతులకు తెలిపారు. మొక్కజొన్నల కొనుగోలు ఆదివారం పూర్తి అయ్యిందని చెప్పారు. ఆలస్యంగా సాగు చేసిన మొక్కజొన్నలు రైతుల వద్ద ఉంటే జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు అనుమతుల కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు సవ్యంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. సాఫీ సాగుతున్న కొనుగోళ్లను జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకుల వల్ల రెండు మూడు రోజులు కొనుగోళ్ల ఆలస్యం అయిందే తప్ప ఎక్కడ కూడా సమస్యలు ఏర్పడలేదని తెలిపారు. కొనుగోళ్లలో అవాంతరాలు సృష్టించి రైతులను అడ్డపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందాలని చూసిన వారికి తగిన రీతిలో ప్రభుత్వం సమాధానం చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగ రాజశేఖరరెడ్డి, చిలుకల రాజిరెడ్డి, మార్కెట్ సిబ్బంది ఆశయ్య, రాజిరెడ్డి, సత్యనారాయణ, పీఏసీఎస్ సిబ్బంది రాజేందర్, సీ హెచ్.బాలయ్య, రైతులు పాల్గొన్నారు.

# మార్గదర్శకాలు విడుదల వేయకుండా తగ్గింపు తగదు

-సమాచారం లేకుండా వేతనంలో ఎలా తగ్గిస్తారు

-ఆరోగ్య కార్డుల మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలి

-ఆరోగ్య కార్డులపై ప్రభుత్వ వైఖరి సరైంది కాదు

-మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ఆదరాసుపల్లి శశిధర శర్మ, పీఆర్టీయూ టీఎస్ సిద్ధిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

నంగునూరు, మే 31(తెలంగాణ పత్రిక):

ఉద్యోగ,ఉపాధ్యాయుల చిరకాల వాంఛ ఆరోగ్య కార్డుల విషయంలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ట్రస్ట్ ఏర్పాటు చేయక ముందే మూల వేతనం 1.5 శాతం తగ్గించడం సరైన చర్య కాదని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ఆదరాసుపల్లి శశిధర శర్మ పేర్కొన్నారు. ఆదివారం నంగునూరులో వారు మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్య పథకం ప్రారంభం కాకముందే ప్రభుత్వం వేతనం తగ్గింపు చేయడం ఏకపక్ష నిర్ణయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వేతన చెల్లింపు అధికారు(డీడీవో)లకు కూడా తెలియకుండా తగ్గించడం దుర్మార్గమైన చేయగా పేర్కొన్నారు. ఈ చర్య ఉద్యోగ ఉపాధ్యాయులను వంచించడమేనన్నారు. ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా, అసలు ఆరోగ్య పథకం ప్రారంభం కాకముందే వేతనాలలో కోత విధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ ట్రస్టులో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సాధారణ ఉద్యోగులను సభ్యులుగా చేర్చుతామని చెప్పారని తెలిపారు. ఆ తర్వాత విధి విధానాలు ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత మాత్రమే ఉద్యోగుల మూల వేతనంలో 1.5 శాతం మినహాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ప్రక్రియ జరగకుండానే,ఉద్యోగ ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వకుండా, కనీసం హఠాత్తుగా ఉద్యోగుల మే నెల వేతనాల మూల వేతనంలో 1.5శాతం మినహాయించుకోవడం ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. కనీసం డీడీవోలకు కూడా సమాచారం లేకుండా వేతనాల్లో కట్ చేయడం



ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులను హరించడమేనని విమర్శించారు. ఏయే ఆసుపత్రులలో, ఏయే వ్యాధులకు ఈ పథకం వర్తిస్తుంది? ఆరోగ్య కార్డుకు అర్హులయ్యే కుటుంబ సభ్యులు ఎవరెవరు అర్హులు? ఎలాంటి సౌకర్యాలు ఉంటాయి? వంటి వివరాలు రాత పూర్వకంగా ఇచ్చిన తరువాతే ఉద్యోగుల మూల వేతనం నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన డిఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల మాట పక్కన పెట్టి, ఎలాంటి విధి విధానాలు లేకుండా ఉద్యోగుల మూల వేతనం 1.5 శాతం ఆరోగ్య కార్డుల పేరిట తగ్గించడం అసమంజసమని పేర్కొన్నారు.

# చలో కొత్తగూడ - ఫోర్ కేక బహిరంగ సభ

-మహబూబాబాద్ జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షుడు కుంజ నర్సింగరావు ఆధ్వర్యంలో

కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 31.

(తెలంగాణ పత్రిక):-


మహబూబాబాద్ జిల్లా, చలో కొత్తగూడ జూన్ 3 ఫోర్ కేక బహిరంగ సభకు కొత్తగూడ మండల యువతరం సిద్ధమవుతున్నారు. మా జీవోలు, మా చట్టాలు కావాలని నిరుద్యోగులు యువతరం ఫోర్ కేక బహిరంగ సభకు కొత్తగూడ మండలంలో ఉన్న యువకులు అందరూ, జూన్ మూడో తారీకు కొత్తగూడలో జరిగే ఫోర్ కేక బహిరంగ సభకు సిద్ధమై చీమలా!పురుగుల దండోరా లాగా సభను విజయవంతం చేయాలని, మహబూబాబాద్ జిల్లా తుడుందెబ్బ అధ్యక్షుడు కుంజ నర్సింగ రావు, కొత్తగూడ మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు తురస దామోదర్ యువతరం కదిలి రావాలని పిలుపునిచ్చారు



# అగ్నివీరులుగా ఎంపికైన ఇద్దరు యువకులు

నంగునూరు, మే 31(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధుంపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సైన్యానికి ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన నిరుపేద, వ్యవసాయ కుటుంబాలకు చెందిన అమ్ముల సాయిచరణ్, జాప రవి అగ్నివీర్ కు ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన అమ్ముల కనకవ్వ, కనకయ్య దంపతులు కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే వారు. వీరి రెండవ కుమారుడు అమ్ముల సాయిచరణ్ పదో తరగతి పూర్తయిన వెంటనే ఇంటర్ చదువుతూ, ఖాళీ సమయంలో కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ సైనిక పరీక్షల కోసం సిద్ధమయ్యారు. కఠోర సాధన చేస్తున్న క్రమంలో అమ్ముల సాయిచరణ్ తండ్రి అమ్ముల కనకయ్య సంవత్సరం కిందట మరణించారు. తీవ్ర విషాదాన్ని దిగమింగుకుని సాయిచరణ్ సైనిక పరీక్షలకు హాజరై అగ్ని వీరునిగా ఎంపికయ్యాడు. పేద వ్యవసాయ కుటుంబానికి చెందిన జాప పద్మ, యాదయ్య దంపతుల రెండో కుమారుడు జాప రవి తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రభుత్వ హాస్టల్ లో ఉండి చదువుకున్నాడు. తమ గ్రామం నుంచి సైన్యంలో చేరిన యువకులను ఆదర్శంగా తీసుకుని తాను కూడా సైన్యంలో చేరి దేశసేవ చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాడు. దీనిలో భాగంగానే ప్రతిరోజూ శారీరక పరీక్షలకు సంబంధిన ప్రాక్టీసు చేసి ఆర్మీ ఎంపిక పరీక్షలకు హాజరైఅగ్ని వీరునిగా ఎంపికయ్యాడు. నిరుపేద,





పేద వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన ఈ ఇద్దరు యువకులు ఆర్మీ కావాలనే లక్ష్యంతో కఠోరమైన సాధన చేసి అగ్ని వీరులుగా ఎంపిక కావడంతో వీరిద్దరిని గ్రామస్థులు అభినందించారు.

# భవన నిర్మాణ కార్మికులందరూ గుర్తింపు కార్డులు తీసుకోవాలి

– సిపిఐ నాయకులు.యాదగిరి నర్రగిరి పిలుపు

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 31 తెలంగాణ పత్రిక.

భవన నిర్మాణ కార్మికులందరూ గుర్తింపు కార్డులు పొంది ప్రమాద బీమా అవకాశాలను పొందాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి శంషాబాద్ మండల కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు సిపిఐ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ సిపిఐ పార్టీ పోరాటాల ఫలితంగా లేబర్



బోర్డు ఏర్పడిందని ఆ బోర్డులో వేలకోట్ల రూపాయలు సేస్సు రూపంలో జమ. అయ్యాయని వారు తెలిపారు.వాటిని కార్మికుల అభివృద్ధికి ఉపయోగించాలని చట్టం చెబుచున్న కార్మికులు ఎవరు వాడుకోవడం లేదని వరుతెలిపారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు అందే విధంగా చూస్తుందని కార్మికులందరూ ఏఐటియుసిని సంప్రదించాలని వారు కోరారు. లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఐదు రూపాయల భోజనం మంచినీటి వసతి బాత్రూంలో వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించే విధంగా ప్రభుత్వం చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ గుర్తింపు కార్డుల సదస్సు కార్యక్రమంలో మండల కార్యదర్శి గిలకరాజు నరేష్ నాయక్ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకులను కలిసిన బేరీ రామచంద్ర యాదవ్

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిదిశేర్లింగంపల్లి నియోజకవర్గం మే 31.

బీసీ ఐక్యవేదిక బీసీ కులాల బీసీ సంఘాలను అందరినీ ఏకం చేసే క్రమంలో బీసీ కులాల ముఖ్య నాయకులను కలిసే క్రమంలో ఈరోజు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకుడు శ్రీశైలం నాయి బ్రాహ్మణ ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణ ను కలిసి భవిష్య ప్రణాళిక గురించి చర్చించడం జరిగింది బీసీ ఐక్యవేదిక లో ఉపాధ్యక్ష పదవి తీసుకొని నన్ను వెన్నుదన్నుగా ఉంటూ బీసి కుల సంఘాలను బీసీలను ఏకం చేసి బలోపేతం చేద్దామని శ్రీశైలం ను కోరడం జరిగింది ఈ చర్చలో శ్రీశైలం నాయి బ్రాహ్మణ ఒప్పుకొని భవిష్యత్తులో మీ వెంట ఉండి బీసీలకు సేవ చేస్తానని చెప్పడం జరిగింది .బీసీ కుల పెద్దలను మరియు ముందు భాగంలో ఉండి సామాజిక న్యాయం కోసం ఉద్యమం చేసే ప్రతి ఒక్కరికి కలవడానికి బేరి రామచంద్ర యాదవ్ ప్రయత్నించడం సంతోషం. ముఖ్యంగా బీసీ ఐక్యవేదిక సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ని బీసీ కులాలలో ఉన్న 132 కులాల్లో ఇప్పుడు కొన్ని కులాలను కలవడం జరిగింది. వీలైనంత మటుకు ఎక్కువ సంఘాల పెద్దలను కలుద్దామని కోరడం జరిగింది యాదవ సంఘం ముదిరాజ్ సంఘం విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలను ఇంతకుముందు కలిసి సహకారం కోరడం జరిగింది అందరూ కూడా ఒప్పుకొని బీసీ ఐక్యవేదిక బలోపేతం చేద్దామని అందరికీ న్యాయం చేద్దామని సామాజిక న్యాయం ఉచిత విద్య ఉచిత వైద్యం అన్నింట ఆర్థిక సామాజిక న్యాయం జరిగే వరకూ పోరాడుదాం అని బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు .నాయి బ్రాహ్మణ ముఖ్య నాయకుడు శ్రీశైలం ను బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది . ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణ ని బీసీ ఐక్య వేదిక



కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీశైలం నాయి బ్రాహ్మణ ముత్యాల రవీందర్ నాయి బ్రాహ్మణ మరియు అరుణ్ కుమార్ యాదవ్ గౌరెల్లి పాల్గొని భవిష్య ప్రణాళికను చర్చించడం జరిగింది

## గోదావరి జలాలు కామారెడ్డికి రావాలని జలసాధన సమితి తీర్మానం

-జల సాధన సమితిఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

కామారెడ్డి, మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జల సాధన సమితి కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 20, 21, 22 ప్యాకేజీలో భాగంగా 22వ ప్యాకేజీ పనులు సాగటం లేదని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కామారెడ్డి లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 21, 22 ప్యాకేజీలను మార్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వం ఎట్లాంటి నిధులు వెచ్చించకుండా తాత్సారం చేసింది. ఇప్పటికే పుష్కర కాలం గడిచిపోయింది . ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రాంత ప్రజలను మోసం చేస్తుంది . ఈ సమావేశంలో ప్రధాన వక్తగా మాట్లాడిన రిటైర్డ్ ఇంజనీర్ గోపాల్ కేవలం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో, నిధుల లేమితో మాత్రమే ఈ ప్రాజెక్టు పనులు సాగటం లేదని 20వ ప్రాధాన్యతగా ఈ ప్రాజెక్టును నిర్ణయించిందని, దానికోసం ఈ ప్రాంత ప్రజలు ఉద్యమిస్తేనే తప్ప పనులు ప్రారంభం కావని అన్నారు. కేవలం 2000కోట్లతో మాత్రమే పూర్తయ్యే ఈ ప్రాజెక్టును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. వేలాది కోట్ల రూపాయలతో ఇతర ప్రాజెక్టులకు కేటాయించుకుంటున్న ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. అందుకే ఈ ప్రాంత రైతాంగం ప్రభుత్వాలు చేస్తున్న మోసాల నుండి బయటపడి సరైన విధంగా ఉద్యమించాలని తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మరొక వక్త రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరున తెలంగాణ డబ్బులు పూర్తిగా తన సొంతంగా వాడుకుందని తన ఫామ్ హౌస్ కు చుట్టుపక్కల ఉన్నటువంటి భూములను కొనుగోలు చేసి ఆ ప్రాంతానికి కాళేశ్వరం నీళ్లు తెచ్చుకున్నాడని తెలియజేశారు. నిర్లక్ష్యంతో ఈ ప్రాంత రైతులు మోసపోతున్నారని దానికి ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలని, ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు రైతాంగం మేల్కొని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా ఈ ప్రాంత పరిస్థితి గురించి సమావేశం ప్రజెంట్ చేసింది. ఈ కీనోట్ ద్వారా ఈ ప్రాంత ప్రజల పరిస్థితి గురించి ఏ శంకర్ వివరించారు. ఈ సమావేశంలో టి హనుమాన్లు మాట్లాడుతూ గత 2005 లో బిబిపేట చెరువు నుండి నిజాంబాద్ కలెక్టరేట్ వరకు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించిన సంగతిని గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలే అత్యంత ప్రాముఖ్యమైనటువంటి విషయమని 22వ ప్యాకేజీని పూర్తి చేస్తేనే ఈ ప్రాంత రైతులు సుభిక్షంగా ఉంటారని తెలియజేశారు. ముందుగా అధ్యక్ష వర్గం మాట్లాడుతూ కన్వీనర్ జగన్నాథం ఒకప్పుడు ఈ ప్రాంతానికి నీళ్లు రావని చెప్పినటువంటి నాయకులు తాగునీరు కోసం షబ్బీర్ అలీ చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. అదేవిధంగా ఈ 22వ ప్యాకేజీకి తగిన నిధులు ఏర్పాటు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టేక్రియాల్, బ్రాహ్మణపల్లి, వడ్లూరు, ఇల్చిపూర్ గ్రామ రైతులు పాల్గొని వారి సమస్యలను రౌండ్ టేబుల్ నాయకుల మధ్య ఉంచారు. వారికి రౌండ్ టేబుల్ నాయకులు హామీ ఇస్తూ వారి భూములకు ఎలాంటి నష్టం జరగకుండా అండగా ఉంటామని తెలియజేశారు. అదేవిధంగా అధ్యక్ష వర్గంలో ఉన్న కన్వీనర్ వై వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా



గోదావరి నీళ్ల కోసం ఉద్యమిస్తున్న ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే 22 ప్యాకేజీ పనులు ప్రారంభించాలని కోరారు. ఫిరంగి రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని తప్పక ఉద్యమిస్తేనే రైతులు బాగుపడతారని దానికి అందరం కలిసికట్టుగా అన్ని మండల కమిటీలు ఏర్పాటు చేసుకొని ఉద్యమించాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐఎం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా బిఎల్ఎఫ్ నాయకులు సిరిగాద సిద్ధరాములు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పీవీఎస్ఎన్ రాజు, కే శ్రీనివాస్. పి ఆంజయ్య, వెంకట లక్ష్, అనసూయ మాట్లాడారు. రౌండ్ టేబుల్ సమావేశం ఉద్యమ కార్యాచరణ: నేటి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వం వెంటనే 22వ ప్యాకేజీకి తగిన నిధులు కేటాయించి వెంటనే పనులు పూర్తి చేయాలని, ప్రతి మండలాల్లో జలసాధన సమితి కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి విజ్ఞప్తి పత్రాన్ని అందజేయాలని, జూన్ చివరి వారంలో ప్రభుత్వ స్పందన తర్వాత ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.

# ట్రిపుల్ ఐటీకి 13 మంది ఎంపిక

నంగునూరు, మే 31(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నుంచి 13 మంది విద్యార్థులు మొదటి విడత జాబితాలో ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. మొదటి విడత జాబితాను శనివారం సాయంత్రం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) వైస్ ఛాన్సలర్ ఎ.గోవర్ధన్ విడుదల చేశారు. నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 74 మంది విద్యార్థులకు ఏడుగురు, నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 76 మంది విద్యార్థులకు ముగ్గురు, మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 24 మంది విద్యార్థులకు ఇద్దరు, గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 27 మంది విద్యార్థులకు ఒక్కరు ఎంపికయ్యారని మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి తెలిపారు. నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొమ్మిడి అమూల్యా రెడ్డి, రేకులపల్లి జశ్విత, వడ్లకొండ అక్షయ, కలకుంట్ల శ్రీజ, నార్లపురం ఆకాంక్ష, రేకులపల్లి సాత్విక్ రెడ్డి, నాయిని అశ్విత, నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విభూతి అక్షయ, గౌరబోయిన వైష్ణవి, వడ్డేపల్లి నిహారిక, మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి దేవర అశ్వంత్, పాకాల యశ్వంత్, గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బానోతు అశ్విని ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. వీరికి జూన్ 5, 6, 8 తేదీలలో కౌన్సిలింగ్ నిర్వహించి ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సులో రెండేళ్ల పీయూసీ (ఇంటర్మీడియట్), నాలుగేళ్ల బీటెక్ కోర్సు ఉంటుంది. పీయూసీ లో సాధించిన కోర్సు ఆధారంగా మూడవ సంవత్సరం ప్రారంభంలో బీటెక్ బ్రాంచ్ కేటాయిస్తారు. ట్రిపుల్ ఐటీలో చేరిన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు కార్పొరేట్ స్థాయి ఉచిత వసతి ఉంటుంది. మొదటి జాబితాలో భర్తీ కాకుండా మిగిలిన సీట్లను రెండవ విడతలో భర్తీ చేస్తారు.



బొమ్మిడి అమూల్యా రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్మెట



రేకులపల్లి జశ్విత , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్మెట



వడ్లకొండ అక్షయ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్మెట

## కైలా శ్రీనివాసు రావు ను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి



కామారెడ్డి, మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా నియమితులైన కైలాస్ శ్రీనివాసరావు ను ఆదివారం ఆయన నివాసంలో దోమకొండ కు చెందిన జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపల్లి శ్రీకాంత్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యుల కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

## జూన్ 1 నుండి 30 వరకు మెదక్ జిల్లాలో సెక్షన్ 30, 30(ఎ) అమలు

-అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిషేధం
-శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు
-పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలి
-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 31 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా 2026 జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఈ కాలంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు. ప్రజల లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతల నిర్వహణకు భంగం కలిగించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖ చేపడుతున్న శాంతిభద్రతల చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## విజేతలకు ట్రోఫీలు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి మే 31 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామపంచాయతీ లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం నాడు ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ టోర్నిలో గెలుపొందిన వారికి, టోర్నీ మొత్తం విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ పాల్గొని విన్నర్ ప్రైస్, రన్నర్ ప్రైస్ ట్రోఫీలను నగదు బహుమానం రూపంలో చెక్కును అందజేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. టోర్నమెంట్ నిర్వహించిన బుద్ధం మహేష్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు . కార్యక్రమంలో గణేష్ గుప్తా నీరటి రాజు ముదిరాజు, పాలమాకుల సర్పంచ్ కోటేష్ ఉప సర్పంచ్ గూడెపు కుమార్ పెద్ద తుప్పర గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ తేరుపల్లి యాదయ్య మైల రాములు, అంజయ్య యాదవ్ దిద్యాల అశోక్ జంగయ్య రవి, అశోక్ మహమ్మద్ అస్లం, విద్యాచరన్,ఇంద్రారెడ్డి, బుద్ధం అశోక్, ఉప్పరి సురేష్, మండల పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు క్రీడాకారుడు పాల్గొన్నారు.

# నేడు దోమకొండలో ఇందిరమ్మ గృహాల సామూహిక ప్రవేశాలు

కామారెడ్డి, మే 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి ముద్దుబిడ్డ మన ప్రియతమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ ఆదేశానుసారం కామారెడ్డి జిల్లాదోమకొండ స్థానిక సర్పంచ్ ఐరన్ నరసయ్యఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9 గంటల నుండి దోమకొండ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు సామూహిక గృహప్రవేశాలను నిర్వహించబడును ఇట్టి కార్యక్రమం సజావుగా పండుగ వాతావరణం లో జరిగేలా తామందరూ సకాలంలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం మధుకోరారు.

# శంషాబాద్ లో బుల్లెట్ బండి అపహరణ




రాజేంద్రనగర్ ప్రతినిధి మే 31 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణంలో బుల్లెట్ సర్వీసింగ్ ఇంటర్ లో బుల్లెట్ బండి అపహరించిన సంఘటన శనివారం నాడు చోటు చేసుకుంది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. శనివారం నాడు గుర్తుతెలియని ఒక వ్యక్తి బుల్లెట్ సర్వీసింగ్ సెంటర్ కు వెళ్లి బుల్లెట్ ను చూస్తున్నట్లు కాసేపు అటు ఇటు తిరిగి సర్వీసింగ్ సెంటర్ సిబ్బంది భోజనానికి వెళ్లిన సమయంలో దుండగుడు బుల్లెట్ ని అపహరించినట్లు తెలిపారు. సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సిసి పుట్టేజి ఆధారంగా దర్యాప్తును ప్రారంభించారు.

# జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ జూన్ 1 నుండి 30 వరకు అమలు

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, మే 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెలరోజుల పాటు జూన్ 1 నుండి 30 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 (ఏ) యాక్ట్ అమల్లో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. దీని ప్రకారం పోలీసులు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు ,రాస్తారోకోలు, నిరసనలు ,ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు ,సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజాధనాన్ని నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు అందువలన జిల్లా ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని ఆయన కోరారు.

# ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలి

-సిపిఐ నాయకులు డిమాండ్

కోటగిరి తెలంగాణ పత్రిక మే 31.




కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ స్కూల్లో సిపిఐ మండల విస్తృత సమావేశం ఏ.విట్టల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ.... జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నిజేషన్ విధానంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు యాప్ కూలి ముఖాన్ని గుర్తించలేక అధికారులు పలుమార్లు ప్రయత్నించిన ఫోటో క్యాప్సరింగ్ కాకపోవడంతో సమయం వృధా అవుతున్నది పనిచేస్తున్న కూలీలకు త్రాగునీరు ఎండలకు తట్టుకోవడానికి ఇతర ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు . పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించడంతోపాటు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించినటువంటి వడ్లను కొనుగోలు చేసి మద్దతు ధర పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, సిపిఐ మండల కార్యదర్శి కొట్టే.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ బాలికల హై స్కూల్ నుండి 8 మంది విద్యార్థులుత్రిపుల్ ఐటీ కి ఎంపిక

కామారెడ్డి, మే31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ బాలికల హైస్కూల్ విద్యార్థులకు బంపర్ బొనాంజా లభించింది. ఏకంగా ఎనిమిది మంది విద్యార్థులకు ఈ సారి ప్రవేశం దొరకడం తో విద్యార్థుల కుటుంబాలలో ఆనందం వెల్లివిరిసింది. పదవ తరగతిలో జిల్లా లో ప్రథమ, తృతీయ స్థానాలు సాధించడమే కాకుండా తాజాగా ఎనిమిది మంది విద్యాకథివపలకు బార్ త్రిపుల్ ఐటీ సీట్లు



లభించాయి. ఎస్ ఎస్ సి లో 582 మార్కులు సాధించిన జి. ప్రణవి,578 మార్కులతోఎన్. భవాని, 576 మార్కులతోసిహెచ్. అమూల్య, 575 మార్కులతో ఎల్. భవిష్య, 573 మార్కులతో సాఫియా కౌసర్,570 మార్కు లతో ఎన్. రాజ్య, 569 మార్కులతో కే. సాయి ప్రదీప్తి, 553 మార్కులతో ఎం. అఖిల లు త్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారు. దీంతో స్థానికంగా పండగ వాతావరణం నెలకొంది. దోమకొండ మండలం సంగమేశ్వర్ హైస్కూల్ లో మిథున్ బింద్రా విద్యార్థి త్రిపుల్ ఐటీ సీట్ కు ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారి ఆ హైస్కూల్ హెడ్ మాస్టర్ ఏ ఎన్ విజయకుమార్ తెలిపారు.

# ముదిరాజ్ పెద్దమ్మ పరివార్ పాండి నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి ,మే 31 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని నూతన ముదిరాజ్ పాండి 33 మంది సభ్యులతో పెద్దమ్మ గుడిలో ఆదివారం ఏర్పడింది. ఇప్పటివరకు దోమకొండలో తొమ్మిది ముదిరాజ్ పాండీలు ఉండగా నూతన కమిటీతో దోమకొండలో 10 వ పాండీగ పెద్దమ్మ పరివార్ ఏర్పడింది. నూతన కమిటీకి ముదిరాజ్ పెద్దమ్మ పరివార్ పాండిగా నామకరణం చేశారు ఈ సందర్భంగా దోమకొండ పెద్దమ్మ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ప్రకటించి, బాధ్యతలను అప్పగించారు. నూతన పెద్దమ్మ పరివార్ కమిటీ



అధ్యక్షుడిగా గాండ్ల రాములు, ఉపాధ్యక్షులుగా కామిండ్ల రాజయ్య (కరాటే), భూపాల్ విజయానంద్, కోశాధికారిగా మడతల స్వామి, కార్యదర్శిగా మడతల భూషణం, ఉప కార్యదర్శిగా శ్యామల గోపాల్, సంఘ సమాచార దారుడిగా అబ్రబోయిన స్వామిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పెద్దమ్మ తల్లి సేవలో అంకితభావంతో పనిచేస్తూ, సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాండి సభ్యులు, పెద్దలు, భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొని నూతన ముదిరాజ్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నదానానికి ముందుకు వచ్చిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు

కామారెడ్డి ,మే 31 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డు లో శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయం ఆధ్వర్యంలో పౌర్ణమి అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ దంపతులు ముందుకు రావడం జరిగింది,వారికి ఆలయ సేవకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రం చంద్రశేఖర్, డాక్టర్ బాలు మాట్లాడుతూ పౌర్ణమి రోజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనే వారికి వంశ అభివృద్ధి జరుగుతుందని భారతీయ హిందూ సాంప్రదాయంలో



తరతరాలుగా పౌర్ణమికు ఒక ప్రత్యేక స్థానం ఉందని పౌర్ణమి చంద్రనికి విశేషమైన శక్తి కలిగి ఉండడం జరుగుతుందని,ఈ రోజున ఎవరైతే అన్నదానం చేస్తారో వారి వంశము పౌర్ణమి నాటి చంద్రుని వలె అన్ని రంగాలలో వృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో 450 మందికి అన్నదానం చేయడం జరిగింది. గడిచిన మూడు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రతి నెల 251/- రూపాయలు చెల్లించి ఈ కార్యక్రమంలో పాల్గొని భగవత్ అనుగ్రహానికి పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాలకు 9849601438 నెంబర్ కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ శ్రీనివాస్, ఎర్రం విజయ్ కుమార్, దొంతి సుధాకర్, కస్స వెంకన్న,ముప్పారపు రాజేందర్, కొమిరిశెట్టి దిగంబర్, మామిడి రాకేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# పోత్కపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల మెగా ఆత్మీయ సమ్మేళనం





-పూర్వ విద్యార్థి ప్రభుత్వ విప్,ప్రస్తుత శాసనసభ్యులు చింతకుంట విజయరామణారావు హాజరు.

ఓదెల /మే 31 తెలంగాణ పత్రిక

ఓదెల మండలం పోత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1975 నుంచి 2005 వరకు చదివిన పూర్వ విద్యార్థుల మెగా ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 30 బ్యాచ్‌లకు చెందిన 400 మందికి పైగా పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రభుత్వ విప్ విజయరమణరావు హాజరుతో సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణ పోత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల మెగా ఆత్మీయ సమ్మేళనానికి 1980-81 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఉపాధ్యాయులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తమ సహచర విద్యార్థులను కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించారు. “ఉన్న ఊరును, కన్నతల్లిని ఎప్పటికీ మరువకూడదు” అని సందేశం ఇచ్చిన విజయరమణరావు, ప్రపంచంలో ఎక్కడ స్థిరపడినా తమ మూలాలను మరువకుండా గ్రామం, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. పోత్కపల్లి పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రస్తావిస్తూ, ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో 45 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, వారిలో 35 మంది 500కు పైగా మార్కులు సాధించడం గర్వకారణమని అన్నారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, అంకితభావమే కారణమని కొనియాడుతూ వారికి ఘన సన్మానం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి కోసం ఇప్పటివరకు రూ.64 లక్షలు ఖర్చు చేశామని పేర్కొన్న ఆయన, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల ఫ్లెక్సీలను గ్రామాల్లో ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంచాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వ పరంగా సహకారం అందించి ఏర్పాట్లు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ ప్రకటనతో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య నిర్వాహకులుగా తౌటం సుగుణాకర్, తౌటం రవీందర్, జావేద్ భాయ్, సిరిసేటి మల్లేశం, వెలుగుని వెంకటేశం, దండ జనార్దన్ రెడ్డి, పుల్లూరు శివన్న, ఇట్టం శ్రీనివాస్, రౌతు కవీశ్వర్, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలోని అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయుల సేవలను స్మరించుకున్నారు.



పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఈ మెగా సమ్మేళనం పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పాఠశాల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో పాటు ముఖ్య నిర్వాహకులు తవుటం సుగుణయ్య తౌటం రవీందర్ జాయాద్ బాయ్ . సిరి శెట్టి మల్లేశం. వెలుగుని వెంకటేశం. దండ జనార్దన్ రెడ్డి. పుల్లూరి శివన్న. ఇట్టం శ్రీనివాస్. రౌతు కవిశ్వర్. ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి. జీలకుంట సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి. తోపాటు పూర్వ విద్యార్థులు దాదాపు 400 మంది 30 బ్యాచీలు ఘనంగా హాజరయ్యారు.

# టీమిండియా స్టార్ యువరాజ్ సింగ్ సరసన నేపాల్ క్రికెటర్




స్పోర్ట్స్ డెస్క్

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ పేరు చెప్పగానే ఓ రికార్డు గుర్తుకు వస్తుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లు కొట్టిన తొలి ప్లేయర్‌గా యువీ రికార్డు సృష్టించాడు. టీ20 ప్రపంచ కప్ 2007లో భాగంగా సెప్టెంబర్ 19న ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘనత సాధించాడు. ఆ తర్వాత పలువురు ఆటగాళ్లు కూడా ఈ రికార్డును అందుకున్నారు. తాజాగా క్రికెట్ ప్రపంచంలో పసికూన అయినా నేపాల్ జట్టు నుంచి కూడా ఓ ప్లేయర్ ఈ అరుదైన రికార్డును అందుకున్నాడు.నేపాల్ స్టార్ ఓపెనర్ కుషాల్ భుర్టెల్ ఈ ఘనతను సాధించి, క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. పురుషుల ఆసియా క్రీడాల టీ20 క్వాలిఫయర్-2026లో టోర్నీలో భాగంగా చైనాతో ఆదివారం (మే 31) జరిగిన మ్యాచ్‌లో భుర్టెల్ ఈ అరుదైన ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన భుర్టెల్ డ్రాగన్ కంట్రీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో చుయూయ్ చెన్ వేసిన ఆరు బంతులను వరుసగా సిక్సర్లుగా మలిచి అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తం 43 బంతుల్లోనే 129 పరుగులు చేసి చైనా బౌలర్లపై దండయాత్ర చేశాడు.

భుర్టెల్ ఇన్నింగ్స్‌లో ఏకంగా 16 సిక్సర్లు నమోదయ్యాయి. అనంతరం డెంగ్ జింకీ అతన్ని ఔట్ చేసినా అప్పటికే మ్యాచ్ పూర్తిగా నేపాల్ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఫలితంగా నేపాల్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి ఏకంగా 313 పరుగుల అతి భారీ స్కోరు సాధించింది. 314 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన చైనా ఆరంభం నుంచే ఒత్తిడికి గురైంది. నేపాల్ బౌలర్ల కట్టుదిట్టమైన ప్రదర్శన ముందు చైనా బ్యాటింగ్ కుప్పకూలింది. చైనా జట్టు కేవలం 92 పరుగులకే ఆలౌటైంది. గతంలో అంతర్జాతీయ క్రికెట్‌లో ఒకే ఓవర్లలో ఆరు సిక్సర్ల ఘనతను హెర్షల్ గిబ్స్, యువరాజ్ సింగ్, కీరన్ పోలార్డ్, జస్కరన్ మల్హోత్రా, దీపేంద్ర సింగ్ ఎయిరీ సాధించారు.

కాగా, సింగపూర్ వేదికగా జరుగుతున్న పురుషుల ఆసియా క్రీడల టీ20 క్వాలిఫయర్-2026 టోర్నీలో మొత్తం 8 జట్లు రెండు గ్రూప్‌లుగా విభజించబడి పోటీపడుతున్నాయి. నేపాల్, చైనా, ఖతార్, మలేసియా ఓ గ్రూప్-ఏలో ఉండగా.. బెహ్రెయిన్, హాంగ్‌కాంగ్, ఒమన్, సింగపూర్ గ్రూప్-బిలో పోటీపడుతున్నాయి.

# సింగపూర్ ఓపెన్‌లో సాత్విక్-చిరాగ్ చరిత్ర...
# ఫైనల్లో అద్భుత విజయంతో టైటిల్ కైవసం

- సింగపూర్ ఓపెన్ మెన్స్ డబుల్స్ టైటిల్ గెలిచిన సాత్విక్-చిరాగ్
- ఈ ఘనత సాధించిన తొలి భారత జోడీగా చారిత్రక విజయం
- ఫైనల్లో ఇండోనేషియా జోడీపై మూడు గేమ్‌ల పోరులో గెలుపు
- తొలి గేమ్ కోల్పోయినా అద్భుతంగా పుంజుకున్న భారత ద్వయం
- రెండేళ్ల తర్వాత సాత్విక్-చిరాగ్ జోడీకి ఇదే తొలి టైటిల్



భారత స్టార్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి చరిత్ర సృష్టించారు. సింగపూర్ ఓపెన్ మెన్స్ డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్న తొలి భారత ద్వయంగా నిలిచారు. ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో తొలి గేమ్ కోల్పోయినా అద్భుతంగా పుంజుకుని ఇండోనేషియాకు చెందిన ఫజర్ అల్ఫియాన్, మహమ్మద్ షోహిబుల్ ఫిక్రీ జోడీపై విజయం సాధించారు. గంటా 13 నిమిషాల పాటు సాగిన హోరాహోరీ పోరులో సాత్విక్-చిరాగ్ జోడీ 18-21, 21-17, 21-16 తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో సాత్విక్-చిరాగ్ జోడీ రెండేళ్ల టైటిల్ నిరీక్షణకు తెరపడింది. 2024లో థాయ్‌లాండ్ ఓపెన్ గెలిచిన తర్వాత, ఈ జంట ఏకంగా నాలుగు ఫైనల్స్‌లో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఈ గెలుపు వారి కెరీర్‌లో తొమ్మిదో వరల్డ్ టూర్ టైటిల్ కాగా, మూడో సూపర్ 750 టైటిల్ కావడం విశేషం. ప్రపంచ నాలుగో ర్యాంక్ జోడీ అయిన సాత్విక్-చిరాగ్, ప్రపంచ మూడో ర్యాంక్ ఇండోనేషియా ద్వయంతో జరిగిన ఈ మ్యాచ్ ఆరంభంలో తడబడింది. తొలి గేమ్‌ను కోల్పోవడంతో ఒత్తిడి పెరిగింది. అయితే, రెండో గేమ్ నుంచి భారత జోడీ పూర్తిగా పుంజుకుంది. తమదైన దూకుడైన ఆటతీరు, పదునైన స్మాష్‌లతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసింది. రెండో గేమ్‌ను గెలిచి మ్యాచ్‌ను సమం చేయడమే కాకుండా, నిర్ణయాత్మక మూడో గేమ్‌లోనూ అదే ఆధిపత్యాన్ని కొనసాగించి చారిత్రక విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. విజయం ఖరారైన వెంటనే సాత్విక్, చిరాగ్ ఆనందంతో కోర్టుపైనే పడిపోయి భావోద్వేగంతో సంబరాలు చేసుకున్నారు. సుదీర్ఘకాలం తర్వాత టైటిల్ గెలిచిన ఆనందాన్ని ఆస్వాదిస్తూ కోర్టులో నృత్యం చేశారు. ఈ టోర్నీ సెమీఫైనల్లో ప్రపంచ ఛాంపియన్లను ఓడించి ఫైనల్‌కు చేరిన ఈ జంట, తుది పోరులోనూ అద్భుత ప్రదర్శనతో అభిమానులను అలరించింది.

# ఆదాయ నిర్వహణకు 50/30/20 రూల్



డబ్బులు సంపాదిస్తే చాలదు. అవసరాలు, ఖర్చులు పోను మిగిలిన సొమ్మును జాగ్రత్తగా పొదుపు చేయాలి. ఆ పొదుపు చేసిన మొత్తాన్ని జాగ్రత్తగా పెట్టుబడులు పెట్టాలి. పొదుపు చేసిన మొత్తాన్ని ఒక్కసారిగా పెట్టుబడుల్లో పెట్టకుండా.. కొంత మొత్తాన్ని సేవింగ్స్ బ్యాంకు (ఎస్‌బీ) ఖాతాల్లో డిపాజిట్‌గా ఉంచుకోవాలి. దీర్ఘకాలిక ఆర్థిక భద్రత, స్థిరత్వాన్ని ఇవ్వడంలో ఈ చర్య కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఎస్‌బీ ఖాతాలో ఎంత సొమ్ము ఉంచాలి? అనేది పెద్ద ప్రశ్న. రోజువారీ అవసరాలకు సరిపోగా.. భవిష్యత్ ఆర్థిక లక్ష్యాల సాధనకు అవసరమైనంత ఈ ఖాతాల్లో ఉంచుకోవడం మంచిదని ఆర్థిక నిపుణుల సూచన.

**-50/30/20 రూల్‌పై అవగాహన**

పన్నులు పోగా మిగిలే నెలవారీ ఆదాయాన్ని అవసరాలు, కోరికలు, పొదుపు అని మూడు భాగాలుగా విభజించాలి. ఇందుకోసం చాలామంది ఇనట?వ్వెస్టమెంట్ నిపుణులు 50/30/20 అనే రూల్‌ను సూచిస్తుంటారు. ఈ రూల్‌ను పాటించడం వల్ల ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడి మనీ మేనేజ్‌మెంట్ మరింత సులభమవుతుంది. ఈ 50/30/20 రూల్ ఎలా పని చేస్తుందంటే?

**-అవసరాల కోసం 50 శాతం**

రోజువారీ అవసరాల కోసం మీ నెలవారీ ఆదాయంలో 50 శాతం పక్కన పెట్టుకోవాలి. ఈ మొత్తం నుంచే ఇంటి అద్దె లేదా గృహ రుణ ఈఎంఐ చెల్లింపులు, విద్యుత్ బిల్లులు, ఇతర యుటిలిటీస్ బిల్స్ చెల్లించాలి. కిరాణా సరుకులు, రవాణా ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులు, తప్పించుకోలేని ఇతర ఖర్చుల చెల్లింపులకు కూడా ఈ మొత్తాన్నే ఉపయోగించాలి.

**-జీవన శైలి ఖర్చులకు 30 శాతం**

దండిగా సంపాదించినంత మాత్రాన సరిపోదు. ఒక తెలుగు సినిమాలో రావు గోపాల రావు చెప్పినట్టు 'మనిషన్నాక కొద్దిగా కళాపోషణ కూడా ఉండాలి'. లేకపోతే జీవితమంతా 'సంపాదించడం, కూడబెట్టడం'తోనే సరిపోతుంది. అప్పుడు జీవితం కూడా యాంత్రికంగా మారిపోతుంది. ఆ జీవితం నుంచి బయటికి రావాలంటే వారం పది రోజులకు ఒక్కసారైనా కుటుంబ సభ్యులతో సినిమా, షికార్లు, షాపింగ్‌తో పాటు బయట విందూ వినోదాలతో సేద తీరాలి. ఇంకా వీలైతే ఏడాదికి ఒక్కసారైనా ఏదైనా పుణ్య క్షేత్రానికి లేదా విహార యాత్రకు వెళ్లాలి. లేకపోతే కుటుంబ సభ్యులు కూడా ఇదేం ఖర్మరా బాబు' అని ఈసడించుకుంటారు. ఈ ఖర్చుల కోసం మీ నెలవారీ ఆదాయంలో కనీసం 30 శాతమైనా పక్కకు తీసి ఉంచుకోవడం మంచిది.

**-పొదుపు, పెట్టుబడుల కోసం 20 శాతం**

సంపాదించేటప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలి. లేకపోతే మలి వయసులో ఆర్థిక సమస్యలతో జీవితం నరకప్రాయమవుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలా మీ ఆదాయంలో కనీసం 20 శాతమైనా పక్కన పెట్టుకోవాలి. ఈ మొత్తాన్ని భవిష్యత్ ఆర్థిక లక్ష్యాల సాధనకు దోహదం చేసే పెట్టుబడుల కోసం వాడుకోవాలి. ఎమర్జెన్సీ ఫండ్, రిటైర్మెంట్ పెట్టుబడులు, ప్రధాన ఆర్థిక లక్ష్యాల కోసం చేసే పొదుపు ఈ కోవలోకి వస్తాయి.

**-ఎస్‌బీ ఖాతాల ప్రాముఖ్యత**

సంపాదించిన సొమ్ములో కొంత మొత్తం దాచుకునేందుకు ఎస్‌బీ ఖాతాలు సురక్షితమైన మార్గం.పైగా ఈ ఖాతాల్లోని బ్యాలెన్స్‌పై కొద్దిగా వడ్డీ కూడా వస్తుంది. వ్యక్తుల ఆర్థిక భద్రత నిర్మాణంలో ఎస్‌బీ ఖాతాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. రెగ్యులర్ ఎస్‌బీ ఖాతాలతో పాటు నిధుల సమీకరణ కోసం బ్యాంకులు ఇప్పుడు అధిక వడ్డీతో కూడిన వెసులుబాటుతో కూడిన ప్రత్యేక ఎస్‌బీ ఖాతాలు కూడా అందిస్తున్నాయి. ఈ ఖాతాలను సరిగా ఉపయోగించుకుంటే మీ ఆర్థిక లక్ష్యాల సాధన మరింత సులువవుతుంది.

## ఇషాన్ కిషన్‌ను దాటి అత్యధిక ధర పలికిన ఎంఐ ప్లేయర్




స్పోర్ట్స్ డెస్క్

టీమిండియా యంగ్ ప్లేయర్, సన్ రైజర్స్ హైదరాబాద్ స్టార్ ఆటగాడు ఇషాన్ కిషన్‌కు జార్ఖండ్ టీ20 లీగ్ వేలంలో ఊహించని షాక్ తగిలింది. ఐపీఎల్ 2026లో పరుగుల వరద పారించిన ఇషాన్‌ను వెనక్కినెట్టి, ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్న ఓ సాధారణ ప్లేయర్ అయిన రాబిన్ మింజ్ అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. మే 30న జార్ఖండ్ రాష్ట్ర క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో తొలి జార్ఖండ్ టీ20 లీగ్ మెగా వేలం ఘనంగా జరిగింది.రాంచీ వేదికగా జరిగిన జార్ఖండ్ టీ20 లీగ్ వేలంలో రాంచీ టైటాన్స్, జంషెడ్‌పూర్ స్టీలర్స్, చోటా నాగ్‌పూర్ రాయల్స్, కోయలాంచల్ సూపర్‌కింగ్స్, ధన్‌బాద్ డైమాండ్స్, సంథల్ స్ట్రయికర్స్ అనే ఆరు ఫ్రాంచైజీలు పాల్గొన్నాయి. ఈ వేలంలో అన్ని జట్లు తలో రూ.50 లక్షల బడ్జెట్‌తో ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. ఈ అక్షన్‌లో ముంబై ఇండియన్స్ ఆటగాడు రాబిన్ మింజ్‌ను దక్కించుకునేందుకు అన్ని జట్లు తీవ్రంగా పోటీ పడ్డాయి. చివరకు కోయలాంచల్ సూపర్ కింగ్స్ అతడిని రూ.15.25 లక్షలకు సొంతం చేసుకుంది. దీంతో ఈ టోర్నీ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రాబిన్ మింజ్ రికార్డు సృష్టించాడు. మరోవైపు టీమిండియా పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్‌ను సంథల్ స్ట్రయికర్స్ రూ.14.70 లక్షలకు కొనుగోలు చేసింది. రాబిన్ మింజ్‌తో పోలిస్తే ఇషాన్ ధర రూ.55 వేల తక్కువగా ఉండటం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. దేశీయ క్రికెట్‌లో రాబిన్‌కు పవర్ హిట్టర్ అనే పేరు ఉంది. ఆ ఇమేజ్ అతడిని ఇషాన్ కంటే ఎక్కువ మొత్తానికి అమ్ముడుపోయేలా చేసింది. అలానే ఇషాన్ జాతీయ జట్టు బాధ్యతల కారణంగా ఈ టోర్నీలో కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశం ఉండటం కూడా వేలంపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. కాగా, జార్ఖండ్ టీ20 లీగ్ జూన్ 10 నుంచి ప్రారంభం కానుంది. ఈ లీగ్‌లో మొత్తం 27 మ్యాచ్‌లు జరగనున్నాయి.

# సైయెంట్ చేతికి టావో డిజిటల్



హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న సైయెంట్ లిమిటెడ్.. వ్యాపార విస్తరణలో భాగంగా అమెరికాకు చెందిన టావో డిజిటల్ సొల్యూషన్స్ ఇంక్‌ను పూర్తిగా కొనుగోలు చేయనుంది. కాలిఫోర్నియాలోని శాంటా క్లారా ప్రధాన కేంద్రంగా ఏఐ-నేటివ్ డేటా, ప్రొడక్ట్ ఇంజనీరింగ్ సొల్యూషన్లు అందిస్తున్న టావోను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్టు సైయెంట్ శనివారం ప్రకటించింది. ఈ డీల్ విలువ 21.8 కోట్ల డాలర్లు (సుమారు రూ.2,071 కోట్లు). ఈ కొనుగోలు ప్రక్రియ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని సైయెంట్ తెలిపింది. 2022లో ఏర్పాటైన టావో డిజిటల్.. అమెరికా, కెనడా, భారత్, తైవాన్, యూరప్ దేశాల్లో విస్తరించి ఉంది. ఆటోమోటివ్, హై-టెక్, హెల్త్‌టెక్ తదితర రంగాల్లోని గ్లోబల్ కంపెనీల సంక్లిష్ట వ్యాపార, సాంకేతిక సవాళ్లకు పరిష్కారాలు ఈ కంపెనీ అందిస్తోంది. డేటా ఇంజనీరింగ్, ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్ సొల్యూషన్స్, డిజిటలైజేషన్, క్లౌడ్ సర్వీసట?సలో ఈ కంపెనీకి ప్రత్యేక నైపుణ్యం ఉంది. ప్రస్తుతం ఈ కంపెనీలో 3,500 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



# సమంతతో బంధంపై అసత్య ప్రచారాలు.. ఢిల్లీ హైకోర్టుకు నటుడు నాగ చైతన్య

**వ్యక్తిగత హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగచైతన్య**

**సమంతతో బంధంపై జరుగుతున్న అసత్య ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని పిటిషన్**

**చైతూ ప్రతిష్ఠకు భంగం కలిగించే కంటెంట్‌పై కోర్టు మధ్యంతర నిషేధాజ్ఞలు**

**అభ్యంతరకర కథనాలు ప్రచురించిన పలు వెబ్‌సైట్లకు నోటీసులు జారీ**

**ఇద్దరూ కొత్త జీవితం ప్రారంభించినా ఆగని ఆన్‌లైన్ వేధింపులపై చట్టపరమైన చర్యలు**

టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగచైతన్య తన వ్యక్తిగత హక్కుల (పర్సనాలిటీ రైట్స్) పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నటి సమంత రుత్ ప్రభుతో తన గత బంధాన్ని ఉద్దేశించి కొన్ని వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానెళ్లు చేస్తున్న అసత్య ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నాగచైతన్య ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆయన పేరు, ఫొటోలు, వీడియోలను వాడొద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పలు వెబ్‌సైట్లకు నోటీసులు కూడా జారీ చేసింది.

నాగచైతన్య తరఫున సీనియర్ న్యాయవాది వైభవ్ గగ్గర్ వాదనలు వినిపించారు. "కొన్ని ఆన్‌లైన్ మాధ్యమాలు సమంతను చైతన్య మోసం చేశారని, ఆమె కెరీర్‌ను నాశనం చేశారని నిరాధారమైన కథనాలు ప్రచురిస్తున్నాయి. ఇది కేవలం విమర్శ కాదు, కచ్చితంగా వ్యక్తిగత వేధింపులు, ట్రోలింగ్ కిందకే వస్తుంది" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, నటుడి ప్రతిష్ఠను కించపరిచేలా ఉన్న కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.





'ఏ మాయ చేసావె' (2009) సినిమా సమయంలో పరిచయమైన నాగచైతన్య, సమంత 2017లో వివాహం చేసుకున్నారు. అయితే, నాలుగేళ్ల వైవాహిక జీవితం తర్వాత 2021 అక్టోబర్‌లో పరస్పర అంగీకారంతో విడిపోతున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఇద్దరూ తమ జీవితాల్లో ముందుకు సాగారు. నాగచైతన్య 2024 డిసెంబర్‌లో నటి శోభితా ధూళిపాళ్లను, సమంత 2025 డిసెంబర్‌లో దర్శకుడు రాజ్ నిడిమోరును వివాహం చేసుకున్నారు.

ఇలా ఇద్దరూ కొత్త జీవితాలను ప్రారంభించి స్థిరపడినప్పటికీ, కొందరు పాత విషయాలనే పదేపదే ప్రస్తావిస్తూ ఆన్‌లైన్‌లో వ్యక్తిగత దూషణలకు పాల్పడుతుండటంపై నాగ చైతన్య న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## నచ్చని పనికి 'నో' చెప్పడమే నా సక్సెస్: యామీ గౌతమ్



నమ్మకం లేని పాత్రలకు 'నో' చెప్పడమే తన ఎదుగుదలకు కారణమన్న యామీ గౌతమ్ 'ఊరి', 'బాలా' చిత్రాల తర్వాత కెరీర్ పరంగా నిర్భయంగా మారానని వెల్లడి అవార్డుల కన్నా ప్రేక్షకుల అభిమానమే గొప్పదని వ్యాఖ్య బాలీవుడ్ నటి యామీ గౌతమ్ తన కెరీర్ విజయ రహస్యాన్ని మరోసారి పంచుకున్నారు. తాను నమ్మని పాత్రలు, కథలకు నిర్భయంగా 'నో' చెప్పడం నేర్చుకోవడం వల్లే వృత్తిపరంగా ఎదగగలిగానని ఆమె స్పష్టం చేశారు. ఇటీవలే మాతృత్వంలోకి అడుగుపెట్టినప్పటికీ, తన వృత్తిపరమైన నిర్ణయాల్లో ఎలాంటి మార్పు లేదని తెలిపారు. ఇటీవల ఓ ఇంగ్లీష్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామీ ఈ విషయాలు వెల్లడించారు. "కెరీర్‌లో నిలదొక్కుకోవాలంటే కొన్నిసార్లు నమ్మకం లేని పనులకు కూడా 'నో' చెప్పడం నేర్చుకోవాలి. నా జీవితంలో ఆ మార్పు 2018లో 'ఊరి', 'బాలా' సినిమాల తర్వాత వచ్చింది. అప్పటి నుంచి నాకు నిజంగా నచ్చిన, నన్ను ప్రభావితం చేసే పాత్రలనే ఎంచుకుంటున్నాను. ఆ తర్వాతే నేను నిర్భయంగా ఉండటం మొదలుపెట్టాను," అని ఆమె వివరించారు. కేవలం ఉపాధి కోసం లేదా పరిశ్రమలో కనిపించడం కోసం సినిమాలు చేయనని గతంలోనూ యామీ స్పష్టం చేశారు. పనిలేకుండా ఉండటానికైనా సిద్ధమే కానీ, నమ్మకం లేని సినిమా మాత్రం చేయనని ఆమె గట్టిగా చెబుతారు. తనకు అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమే ముఖ్యమని యామీ పేర్కొన్నారు. "ప్రేక్షకుల ప్రశంసలకు మించిన పెద్ద అవార్డు మరొకటి లేదు. మిగతావన్నీ క్షణికమైనవి," అని ఆమె అన్నారు.

## ఆ సమయంలో 'పెద్ది' నుంచి తప్పుకుందామని అనుకున్నాను: శివ రాజ్ కుమార్



కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ తాను నటించిన 'పెద్ది' సినిమా గురించి ఒక భావోద్వేగ విషయాన్ని వెల్లడించారు. 2024లో తనకు క్యాన్సర్ నిర్ధారణ అయిన తర్వాత, ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని భావించినట్లు తెలిపారు. అయితే, దర్శకుడు బుచ్చిబాబు సానా సహా చిత్రబృందం తన స్థానంలో మరొకరిని తీసుకోకుండా, తాను కోలుకునే వరకు ఎదురుచూశారని ఆయన గుర్తుచేసుకున్నారు.

రామ్ చరణ్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్లలో భాగంగా చెన్నైలో జరిగిన ప్రమోషన్స్ లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, "సినిమా నుంచి తప్పుకోవాలనుకుంటున్నాను అని చెప్పాను. కానీ బుచ్చిబాబు 'వద్దు, మీరే కావాలి' అన్నారు. వాళ్లు నా కోసం చాలా కాలం ఎదురుచూశారు. వారికి నా ధన్యవాదాలు" అని శివ రాజ్ కుమార్ పేర్కొన్నారు.

దర్శకుడు బుచ్చిబాబు సానా కథ చెప్పిన రోజే రామ్ చరణ్‌తో కూడా మాట్లాడానని గుర్తుచేసుకున్నారు.

2024లో శివ రాజ్ కుమార్‌కు బ్లాడర్ క్యాన్సర్ ఉన్నట్లు తేలింది. దీంతో ఆయన అమెరికాలోని మయామిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. క్యాన్సర్ సోకిన బ్లాడర్‌ను తొలగించి, పేగులోని కొంత భాగంతో వైద్యులు కృత్రిమ బ్లాడర్‌ను ఏర్పాటు చేశారు. 2025 ప్రారంభంలో ఆయన క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకుని తిరిగి షూటింగ్‌లలో పాల్గొంటున్నారు.

# 'ఫరెవర్ మై హీరో'.. నాన్నకు మహేశ్ బాబు భావోద్వేగ నివాళి

**సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా మహేశ్ బాబు భావోద్వేగ పోస్ట్**

**'ఫరెవర్ మై హీరో.. హ్యాపీ బర్త్ డే నాన్న' అంటూ నివాళి**

**తండ్రిపై తనకున్న ప్రేమను చాటుకున్న సూపర్ స్టార్**

**ఎమోషనల్‌గా స్పందిస్తున్న అభిమానులు, నెటిజన్లు**

సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఆయన కుమారుడు, స్టార్ హీరో మహేశ్ బాబు భావోద్వేగానికి గురయ్యారు. తండ్రిని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో ఓ హృదయపూర్వక పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ప్రస్తుతం అభిమానుల మనసులను కదిలిస్తోంది.


నేడు (మే 31) సూపర్ స్టార్ కృష్ణ జయంతి. ఈ సందర్భంగా మహేశ్ బాబు తన అధికారిక సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్' (ట్విట్టర్)లో 'ఫరెవర్ మై హీరో... హ్యాపీ బర్త్ డే నాన్న" అంటూ ఒక సందేశాన్ని పంచుకున్నారు. ఈ చిన్న వాక్యంలోనే తండ్రిపై తనకున్న అపారమైన ప్రేమను, గౌరవాన్ని మహేశ్ వ్యక్తం చేశారు. కృష్ణ భౌతికంగా దూరమైనా, ఆయన జ్ఞాపకాలు తనతో ఎప్పటికీ ఉంటాయని, తన దృష్టిలో ఆయనే నిజమైన హీరో అని మహేశ్ చెప్పకనే చెప్పారు.

తెలుగు సినీ పరిశ్రమలో కృష్ణ–మహేశ్‌బాబులది ప్రత్యేకమైన బంధం. తండ్రీకొడుకుల అనుబంధానికి వారిద్దరూ నిలువుటద్దంలా నిలిచారు. కృష్ణ



మరణానంతరం ప్రతి సందర్భంలోనూ మహేశ్ ఆయన్ను స్మరించుకుంటూనే ఉంటారు.

ప్రస్తుతం మహేశ్ పెట్టిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు సైతం భావోద్వేగానికి గురవుతున్నారు. సూపర్ స్టార్ కృష్ణను గుర్తుచేసుకుంటూ కామెంట్లు పెడుతూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.



# 'హాట్, బ్యూటిఫుల్' అంటూ ఆ ఆర్ఆర్ క్రికెటర్ నాకు తరచూ మెసేజ్‌లు పంపాడు.. బ్లాక్ చేశా

ఓటీటీ వెబ్ సిరీస్‌లతో గుర్తింపు తెచ్చుకున్న నటి నేహాల్ వదోలియా మరోసారి వార్తల్లో నిలిచారు. ఓ ప్రముఖ క్రికెటర్ తనకు సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా మెసేజ్‌లు పంపారంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యాఖ్యలతో ఆ క్రికెటర్ ఎవరనే దానిపై ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఇటీవల 'సునో ఇండియా పాడ్‌కాస్ట్'లో పాల్గొన్న నేహాల్‌ను.. "ఏదైనా క్రికెటర్ మీకు ఎప్పుడైనా డైరెక్ట్ మెసేజ్ చేశారా?" అని అడగ్గా, ఆమె నవ్వుతూ "పేరు చెప్పేయమంటారా?" అని బదులిచ్చారు. ఆ తర్వాత "అతను అంత పాప్యులర్ కాదు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు చెందినవాడు. అతనికి విడాకులు కూడా అయ్యాయి" అని కొన్ని క్లూస్ ఇచ్చారు. ఎలాంటి మెసేజ్‌లు పంపేవాడని ప్రశ్నించగా.. తన సోషల్ మీడియా స్టోరీస్‌కు తరచూ రియాక్ట్ అయ్యేవాడని, తన అందాన్ని పొగుడుతూ 'హాట్','బ్యూటిఫుల్','ప్రెట్టీ' వంటి మెసేజ్‌లు పంపేవాడని నేహాల్ వివరించారు. అయితే, తనకు ఆ సంభాషణ కొనసాగించడం ఇష్టం లేకపోవడంతో స్పందించలేదని తెలిపారు. "నేను మెసేజ్ చేస్తే అతను మళ్లీ మొదలుపెడతాడు. అందుకే నాకు మాట్లాడటం ఇష్టం లేదు" అని చెప్పిన నేహాల్.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143